17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
ఆదివారం | 04 ఫిబ్రవరి 2024 | పేజీలు 12



## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

### వజ్రకరూరు మండలంలో విస్తృత పర్యటన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ తనిఖీ చేశారు. శనివారం వజ్రకరూరు మండలంలోని పిసి.కొత్తకోట, పిసి.ప్యాపిలి, రాగులపాడు గ్రామాలలోని 96, 97, 98, 99, 87, 88 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అలాగే పందికుంట, తట్రకల్లు, గంజికుంట, వజ్రకరూరు, కొనకొండ్ల మరియు గుళ్ళాపాల్యం గ్రామాలలోని 89, 90, 91, 84, 85, 82, 83, 65, 66, 67, 68, 69, 70, 71, 51, 52, 53, 54, 55, 56, 57, 58, 60, 61, 62 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతుల కల్పనపై ఆరా తీశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, సౌకర్యాల కల్పనలో ఎటువంటి తేడాలు ఉన్నా చర్యలు తప్పవని స్థానిక అధికారులను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.



## సత్య సాయి జిల్లాకు అధిక బహుమతులు తీసుకురండి

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో సత్య సాయి జిల్లాకు అధిక బహుమతులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు క్రీడాకారులకు సూచించారు. శనివారం సత్య సాయి సూపర్ స్పెషాలిటీ సమీపంలోని మైదానం నందు జిల్లాస్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడ ముగింపు పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ బాబు మాట్లాడుతూ ఈనెల తొమ్మిది నుంచి 16 వరకు విశాఖపట్నంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో సత్య సాయి జిల్లాకు అధిక బహుమతులు తీసుకురావాలని

మిగతా 02 ▸▸



## పత్రికా రంగంలో సూర్యది ప్రత్యేకమైన స్థానం

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :**

పత్రిక రంగంలో నేటి దినపత్రిక సూర్య ది ప్రత్యేకమైన స్థానం ఉందని అనంతపురం ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. శనివారం జడ్పీ క్యాంపు కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజమ్మ మాట్లాడుతూ పరిశోధనాత్మక కథనాలను రాస్తూ, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళుతూ,

మిగతా 03 ▸▸

### విజయవంతంగా ముగిసిన

# "ఆడుదాం ఆంధ్ర" క్రీడా పోటీలు

- రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడాకారులు పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి
- 10 టీంల నుంచి 114 మంది క్రీడాకారులు జిల్లా నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**

ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు జిల్లాలో విజయవంతంగా ముగిశాయి. శనివారం సాయంత్రం అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ డిసెంబర్ 26వ తేదీన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించి సచివాలయం, మండల, నియోజకవర్గస్థాయిలో ఐదు రకాల క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలోని 663 సచివాలయాలలో 75,882 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోగా, 4,898 టీమ్లను ఏర్పాటు చేసి క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ లాంటి ఐదు రకాల క్రీడా పోటీలను ఉత్సాహంగా నిర్వహించగా, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు. మంచి ఆహ్లాదకర వాతావరణంలో సచివాలయం, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి వరకు మ్యాచ్ లను నిర్వహించామని, 76 టీంలు జిల్లా స్థాయిలో పోటీపడిగా, 10 టీంల నుంచి 114 మంది క్రీడాకారులు జిల్లా నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు వైజాగ్ లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని క్రీడాకారులు జిల్లాకు మంచి పతకాలు తీసుకురావాలన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించామన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందిస్తామన్నారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి కూడా చేరుకోవాలని,

మిగతా 3లో



### 16న పెన్నహోబిలంలో

# రథసప్తమి వేడుకలు

ఉదయం 11 గంటలకు స్వామి వారి కళ్యాణోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఫిబ్రవరి 16న రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నారు. రథసప్తమి, స్వామి కళ్యాణోత్సవం సంబంధించి ఆహ్వాన పత్రికలను ఆలయ కార్య నిర్వహణ అధికారి కె. విజయ్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, ఆలయ సిబ్బందితో కలిసి శనివారం ఆవిష్కరించారు. రథసప్తమి వేడుకల నిర్వహణకు సంబంధించి వివరాలను ఆలయ అధికారి వెల్లడించారు. రథసప్తమి పర్వదినం సందర్భంగా వేకువ జామునే 5 గంటల నుండి ఆరు వరకు నరసింహస్వామి వారికి, శ్రీలక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ విశేష పూజలు జరుపుకున్నట్లు చెప్పారు. అనంతరం ఉదయం ఏడు గంటల నుంచి 10వరకు స్వామివారికి సహస్రనామార్చన నిర్వహించనున్నట్లు తెలిపారు. తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారు సూర్య ప్రభ వాహనం, గో వాహనం, హనుమంత వాహనం, గరుడ వాహనములో ఆలయ పురవీధుల వెంబడి విహరించనున్నట్లు తెలిపారు. స్వస్తి శ్రీ శోభకృత్ నామ సంవత్సరం మాఘ శుక్ల సప్తమి 2024 ఫిబ్రవరి 16 శుక్రవారం ఉదయం 11 గంటలకు శ్రీమత్ వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరపనున్నట్లు ఆలయాధికారి వెల్లడించారు. తదనంతరం సమస్త భక్తజనానికి స్వామివారి తీర్థప్రసాదాల వితరణ ఉండునని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా భక్తులు స్వామి కళ్యాణ వేడుకకు పెద్ద ఎత్తున హాజరై సతీ సమేత నరసింహ స్వామిని ఆశీర్వదించి వారి కృపను పొందాలని ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, నరసింహులు, దండా వెంకటేశులు, నాగేంద్ర భక్తులు పాల్గొన్నారు.

## మళ్లీ జగనే సీఎం కావాలి

### జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :**

ప్రతి కుటుంబానికి ఇలాగే సంక్షేమ పథకాలు అందాలంటే మరొక్కసారి సీఎం జగన్మోహన్ రెడ్డి రావాలని ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ



పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్, రాష్ట్ర గనులు, విద్యుత్ మరియు అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ

మిగతా 02 ▸▸

## ప్రజా సమస్యకు పరిష్కారం

### కంచె నిర్మాణానికి జేసీ అస్మిత్ రెడ్డి సొంత నిధులు

**తాడిపత్రి మేజర్ న్యూస్:**

తాడిపత్రి పట్టణంలో విజయనగర్ కాలనీలో గతంలో నియోజకవర్గ ఇన్చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా కాలనీవాసుల సమస్యల ను



అడిగి తెలుసుకున్నారు. కాలనీ నందు విద్యుత్ ట్రాన్స్ఫారంకి చుట్టూ కంచె లేనందున ప్రమాదాలు జరిగే విషయాన్ని కాలనీవాసులు జేసీ అస్మిత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సమస్యకు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం జేసీ అస్మిత్ రెడ్డి సొంత నిధులతో

మిగతా 03 ▸▸

## అట్రాసిటీ యాక్ట్ కేసులనూ విచారించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, అయితే కేసుల విచారణలో ప్రత్యేక కోర్టులో ఇతర కేసులు విచారణ చేస్తూ ఉండడంతో ఎస్సీ ఎస్టీ బాధితులకు న్యాయం జరగడంలో ఆలస్యం అవుతుందని, కావున ప్రత్యేక కోర్టులో ఎస్సీ, ఎస్టీ , అట్రాసిటీ కేసులను విచారించాలని జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎన్ ఎల్లన్న శనివారం ఒక ప్రకటనలో కోరారు. చట్టం అందరికి సమానమైనప్పుడు, నిందితుల్లో పోలీస్ అధికారులు ఉంటే, విచారణకు హాజరు కావడం లేదని, వారిని కూడా కోర్టుకు పిలిపించి విచారించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కోర్టుకు నిత్యం ప్రజలు వస్తుంటారని, ఇక్కడ కనీస సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎల్లన్న కోరారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను శనివారం తహశీల్దార్ భారతి తనిఖీ చేశారు. అబ్బేదొడ్డి, అనగానదొడ్డి, ఈశ్వరపల్లి, పెద్దొడ్డి, బ్రహ్మణపల్లి తదతర పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్ల జాబితా, ఓటర్లకు అవసరమైన సదుపాయాలు గురించి ఆడిగి తెలుసుకున్నారు. వికలాంగులు ఓటర్ల పోలింగ్ కేంద్రాలకు రావడానికి వీలుగా ఎర్పాట్లు సదుపాయాలతో పాటు ఇతరత్ర వాటిపై అరా తీశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సందీప్, విఆర్ఓ రంగయ్యతో పాటు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు తమ్ముళ్లపై కేసు నమోదు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు చేసినప్పుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోలు కాల్చి నిరసన చేసినందుకు గాను శనివారంగుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పర రామాంజనేయులు రామకృష్ణ వడ్డే శివ పలువురపై బైండోవర్ కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రాజా రెడ్డి రాసిన రాజ్యాంగాన్ని అమలపరుస్తున్న జగన్ రెడ్డిని ఇందుకు పంపడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులపై ఎన్ని కేసులు పెట్టినా పార్టీ కోసం ప్రాణం ఉన్నంత వరకు పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి మోహన్ కృష్ణ, మూడో వార్డు సూరి , దాదా కలందర్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అధైర్య పడకండి.. పార్టీ అండగా ఉంటుంది



**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలను ఏమాత్రం పట్టించుకోకుండా సమయాన్నంతా వృధా చేసి సమయం అయిపోయిన తర్వాత రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు చేస్తున్నామని చెప్పడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో 15 వార్డు నందు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్రంలో జరిగిన అవినీతి గురించి రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తూ, 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పథకాలను ప్రజలకు చేసి చూపిస్తామని ముందే చెప్పాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం అందులో భాగంగానే ప్రజలతో మాట్లాడుతున్న వచ్చేది మన తెలుగుదేశం పార్టీని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి మోహన్ కృష్ణ, చీమల రాము, వన్నూరు వలి, యుగంధర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నను దీవించండి

**వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు.**

**పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పాలన మళ్ళీ రావాలంటే జగనన్నకు ప్రజలందరి దీవెనలు అందించాలని వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు అన్నారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని కాలనీలలో వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలతో కలసి పర్యటించారు. పార్టీ నాయకులు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పలకరిస్తూ, మరోసారి జగనన్న ముఖ్యమంత్రి చేసుకోవాలని, మీ అందరి దీవెనలతో మంచి మెజార్టీతో గెలిపించాలని వారిని విన్నవించుకున్నారు. వీరాంజనేయులు మాట్లాడుతూ జగనన్న పరిపాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. గత పరిపాలన కంటే వైసీపీ పరిపాలన మంచిగా ఉందని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు పేదలకు అందాలన్నా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా జగనన్నని మరోసారి కలిసికట్టుగా ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. పార్టీ నాయకులు కార్యకర్తలకు అండగా ఉంటూ సమన్వయంతో అందరి సలహాలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ఆలూరు రమణారెడ్డి, జడ్పీటిసి భాస్కర్, మేయర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి, మాజీ సర్పంచ్ సాకే నారాయణస్వామి,ఎంపీటీసీలు వెంకటలక్ష్మి, వెంకట శివారెడ్డి, బుల్లె రాజా, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, పూల నారాయణస్వామి, బోయ కొట్టాల ముసలన్న, మండల కన్వీనర్ అంకె నరేష్, లక్ష్మీనారాయణ,గంగరాజు, పూల రంగ రవి, మాజీ జెడ్పిటిసి కొండన్న, బైపరెడ్డి రంగనాథ్, నాగోజి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ సీఎం జగనే కావాలి

మొదటి పేజీ తరువాయి

సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజమ్మ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా చేరాలంటే మరొక్కసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, కార్యకర్తలు అందరు ఈ దిశగా పార్టీ కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుపుతూ ప్రజలకు సంక్షేమం-అభివృద్ధిని వారి ఇంటివద్దకే చేరవేస్తూ, సుపరిపాలన అందిస్తున్న నాయకులు మన ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు, ఈ కార్యక్రమంలో హిందూపురం మునిసిపల్ చైర్ పర్సన్, హిందూపురం నియోజక వర్గ సమన్వయకర్త, హిందూపు రము పార్లమెంట్ సమన్వయకర్త, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు, చైర్ పర్సన్లు, స్థానిక జడ్.పి.టి.సి, యం.పి.పి లు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### నూతనంగా బాధ్యతలు చేపట్టిన

## తహశీల్దారుకు సన్మానం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయానికి చిత్తూరు జిల్లా నుంచి యాడికి తహశీల్దార్ కార్యాలయానికి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇందుకు యాడికి మండల టిడిపి నాయకులు రుద్రమనాయుడు తహశీల్దా రును సన్మానించారు. అనంతరం ఓటర్ల జాబితా తప్పుతడుకలుగా ఉన్నాయని వాటిని సరిదిద్దాలని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పోయింటర్ విజయ్, మస్తాన్, బాలచంద్ర, బొట్టు శేఖరు, మధురాజు తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి జిల్లాకు అధిక బహుమతులు తీసుకురండి

మొదటి పేజీ తరువాయి

విద్యార్థులకు ఎలాంటి పొరపాట్లు జరగకుండా గ్రామ మండల నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించిన వారికి అభినందనలు డిసెంబర్ 15న ప్రారంభమైన క్రీడలలో సుమారు 680 మంది పాల్గొన్నారని, జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచిన 120 మంది క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో పోటీలు ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతికి 35,000, ద్వితీయ బహుమతికి 20,000, తృతీయ బహుమతికి 10 వేల రూపాయలు అందజేశారు.

### గుప్తనిధుల ఆశలతో ఆలయాలు ధ్వంసం..

## 9 మంది అరెస్ట్



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని గుడిపాడు శివరాంపురం గ్రామాల మధ్య ఉన్న కంబగిరి స్వామి ఆలయం వద్ద గుప్త నిధులు ఉన్నాయని కొందరు ధ్వంసం చేస్తుండగా వారిని అరెస్ట్ చేసినట్లు తాడపత్రి డిఎస్పి గంగయ్య తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించి ఇందులో డిఎస్పి మాట్లాడుతూ మండల పరిధిలోని బోయరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింతకాయల నాగేష్ రాము, హరి పెద్దన్న శివగంగ రామచంద్ర పెద్దయ్య సురేంద్ర ఓబులేష్ వంటి 9 మంది వ్యక్తులు ఆలయంలో నిన్నటి రోజు త్రవ్వకాల జరుపుతుండగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది సీఐ నాగార్జున రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి వారిపై దాడి చేసి వారి వద్ద నుంచి పికాసులు గుణపాలు వంటి స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసినట్లు శనివారం కోర్టు ముందర హాజరు పరిచినట్లు డిఎస్పి తెలిపారు. మండలంలో మూఢనమ్మకాలకు వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆలయాలు పవిత్రంగా చూసుకోవాలని అంత తప్ప గుళ్లను కూలగొట్టడం కేసుల్లో ఇరుక్కోవడం సబబు కాదన్నారు. ముఖ్యంగా సీఎం నాగార్జున రెడ్డి అందరికీ అందుబాటులో ఉంటాడని ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే మాకు సమాచారం ఇస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని డిఎస్పి తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధికి విలువల బడులు కీలకం

### - జగన్నాథరావు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** విలువల బడులు సమాజానికి ఒక మంచి పరిణామం అని, లోక్ సత్తా జయప్రకాష్ నారాయణ ప్రతినిధి జగన్నాథరావు, జహీరాబాద్ ప్రముఖ వైద్యురాలు విజయలక్ష్మిలు అన్నారు. కుందుర్పి మండలంలో అనేక గ్రామాలలో సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలో నిర్వహిస్తున్న విలువలబడులను ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ గాయకుడు లెనిన్ తో కలిసి శనివారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించివారు మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో విలువలు లేకుండా సినిమాలు, సీరియల్,సెల్ ఫోన్లు, సోషల్ మీడియా ద్వారా అనాగరికమైన అశ్లీల, మత్తు నేరపూరితమైనటువంటి అలవాట్లకు విద్యార్థులు గురవుతున్న విషయం తెలిసిందే. గ్రామీణ ప్రాంత విద్యార్థులు చెడదారు పట్టరాదని విలువలతో కూడిన విద్యను అభ్యసించేలా ప్రోత్సహించని గాయకుడు లన్ని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ఒక కర్ణాటక సరిహద్దున ఉన్న కుందుర్పి మండలంలో పలు గ్రామాలలో విలువలబడి పేరుతో సాయంత్రం పూట బడులను ఏర్పాటుచేసిన ప్రజా గాయకులు ఎస్కే లెనిన్ బాబు ఎస్ కె (సమాజక్రాంతి) చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు నైతికవిలువలు, క్రమశిక్షణ, మంచి విద్యాబోధన సామాజికచైతన్యం చిన్న వయసులోనే అలవర్చుకునే విధంగా విలువలబడులో విద్యాబోధన జరుగుతుందని తమపరిశీలనలో గమనించాము అన్నారు. ఇలాంటి విలువలుబడులు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసే విధంగాప్రయత్నం చేస్తే ఇంకా బాగుంటుందన్నారు.బడికి వచ్చిన పిల్లలను కొన్ని ప్రశ్నలు అడిగి, వారి సామర్థ్యాన్ని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాగాయకులు ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎస్కే లెనిన్ బాబు, కోఆర్డినేటర్ రఘువీర, లక్ష్మణమూర్తి, బొమ్మలింగ, శ్రీకాంత్, దిలీప్ విలువల బడుల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జేసీ బస్సు యాత్ర



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని పుప్పాల వెంకన్న పల్లి రాయల్ చెరువు గ్రామాల్లో జెసి ప్రభాకర్ రెడ్డి బస్సుయాత్ర శనివారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఇంటింటికి తిరుగుతూ వచ్చేది టిడిపి ప్రభుత్వమే జగన్ ఇంకా రాడుని, ఈ వచ్చే ఎన్నికలు జగన్ కు లాస్ట్ అని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక ఒక రోజుశిక్షణ కార్యక్రమం కింద శనివారం ఉదయం 11.00 గంటలకు, బెలుగుప్ప ఎంపిడివో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు, గ్రామ పంచాయతీల వార్డు మెంబర్లు, ప్రభుత్వ శాఖల సచివాలయం సిబ్బంది (వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, మహిళా పోలీసులు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లు, ఏఎన్ఎంలు మరియు ఎస్ హెచ్ జి గ్రూప్ లీడర్స్ లతో 2024 - 2025 సంవత్సరంనకు 'గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక' క్రింద విస్తరణ అధికారి ఈవో ఆర్ డి మాధవ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎంపిడివో సుబ్బ రాజు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, మహిళా పోలీసులు, ఎఎన్ఎంలు, ఎస్‌హెచ్‌హెచ్ గ్రూప్ లీడర్స్ పాల్గొనడం జరిగినది.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోడలపై క్రీడాకారుల చిత్రాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచం గర్వించదగ్గ క్రీడాకారులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధ్యాన్ చంద్ క్రీడా ప్రాంగణము నందు సచిన్ టెండూల్కర్, ధ్యాన్ చంద్, నీరజ్ చోప్రా మరియు ఒలంపిక్స్ వలయాలను ఆర్ట్ టీచర్ శ్రీ రాముడు మరియు అల్లా బకాష్ ఇద్దరూ కలిసి చక్కగా గోడలపై చిత్రాలను చిత్రించటం జరిగినది. వీరిద్దరిని ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, పిడి రాజశేఖర్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందించారు.

### ఓటర్ జాబితా తయారీలో నిర్లక్ష్యం చేయొద్దు - ఆర్డిఓ రాణి సుస్మిత



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ఓటర్ల జాబితా తయారీలో బిఎల్‌ఓలు నిర్లక్ష్యం చేయొద్దంటూ కళ్యాణదుర్గం ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక వైస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో బిఎల్‌ఓ లతో శనివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన ఓటర్లను చేర్చుకోవాలని, అడ్రస్ చేర్పులు, మార్పులు, లింగ మార్పులు తదితర విషయంలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా చూడాలన్నారు. పోలింగ్ స్టేషన్ కు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలేత కుండా జాగ్రత్తగా చూసుకోవాలని ఏవైనా తప్పులుజరిగితే అందుకు బిఎల్వోలె ప్రధాన బాధ్యులు అని ఆమె హెచ్చరించారు. రూట్ ఆఫీసర్లు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ వెంటేశులు, రూట్ ఆఫీసర్లు ఏంఈఓ తిప్పేస్వామి, ఇంజనీర్ వరప్రసాద్, ఏవో శంకర్ మండలంలోని బిఎల్వోలు పాల్గొన్నారు.

### అస్మిత్ రెడ్డి ప్రచారం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని శనివారం టిడిపి ఇన్చార్జ్ రెడ్డి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. తమకు సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలంటూ గడపగడపకు వెళ్లి ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోని వంద మంది దాకా పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. అంకాలమ్మ వీధి బోయ వీధి చౌడేశ్వరి కాలనీలో తిరుగుతూ అందరికి అభివాదం చేస్తూ ఈసారి మమ్మల్ని గెలిపించాలి ఊరిని అభివృద్ధి బాటలు నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెంబర్ వన్ కాంటాక్ట్ గోపాల్ రెడ్డి, రుద్రం నాయుడు, ఏపీ ఫైబర్ నెట్వర్క్ అలవకుండా చందు, రాష్ట్ర ఒడ్డెర్ల సంఘం అధ్యక్షుడు బొట్టు శేఖర్, జిల్లా అధ్యక్షుడు మధురాజు, శేఖర్ నాయుడు, దడియాల ఆదినారాయణ, నీలకంఠ, ఫామ్ శెట్టి, గోపి భారీ ఎత్తున కార్యకర్తల పాల్గొన్నారు.

### 96 టెట్రా ప్యాకెట్ల మద్యం స్వాధీనం - ఎస్సై



**డి హీరేహాళ్, మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని అతని వద్ద 96 టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని సోమలాపురం గ్రామం చెక్పోస్ట్ వద్ద అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న ఎస్ఐ నాగలాపురం గ్రామానికి చెందిన శంకర్ గౌడ్ అనే వ్యక్తి 96 టెట్రా పాకెట్లు తీసుకొని వెళ్తుండగా అతని దగ్గర ఉన్న మద్యం స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. అనంతరం ఎస్సై మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ మండలంలో అరాచకాలు అలజడులు సృష్టిస్తే అలాంటి వారిపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న ప్రజలకు ఇలాంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకోరావాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## మామిడి తోటలను పరిశీలించిన హార్టికల్చర్ సైంటిస్ట్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అంకంపల్లి గ్రామంలో మామిడి తోటలను కెవికె హార్టికల్చర్ సైంటిస్ట్ వి యుగంధర్ మరియు ఉద్యాన శాఖ అధికారి ఎం కృష్ణ తేజ పరిశీలించడం జరిగింది. మామిడి తోటల్లో పూతకు ముందు తీసుకోవాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులలో పాటించవలసిం దిగా, ముఖ్యంగా తోటను శుభ్రంగా ఉంచుకొని కలుపు నివారించుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం పండు ఈగ నష్టం జరిగినట్లయితే ఈసారి కూడా వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి పండు ఈగ రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని, చెట్టు చుట్టూ బేసింగ్స్ చేసుకుని వేప పిండి చెట్టుకు ఒక కేజీ లెక్కన వేసుకోవాలి, లేదా 50-100 గ్రా మిథైల్ పేరాధియాన్ / 100-200 గ్రా. క్లోరిపైరిపాస్ పొడిమందును ఒక్కో చెట్టుకు పొదల్లో చల్లుకోని భూమిలో కలియబెట్టాలన్నారు. తోటల్లో ఎలాంటి ఎండుకొమ్మలు, ఎండు పుల్లలు లేకుండా కత్తిరించుకొని వాటిని కాల్చేయాలి, గుడు పురుగు యొక్క గుళ్ళు ఉన్నట్లయితే వాటిని చదరగొట్టాలి నివారణ చర్యల కొరకు 2.5 మి.లి. క్లోరిపైరిపాస్ లీటర్ నీటి కలిపి పిచికారి చేసుకోవాలి, ఆకుల మీద, కొమ్మల మీద ఎలాంటి నల్ల మచ్చలు, ఆకు మచ్చలు కానీ ఉన్నట్లయితే 1 గ్రా. కార్బన్డిజమ్ / 2.5 గ్రా. మాన్కొజెబ్ ఏదైనా ఒకటి లిటర్ నీటికి కలిపి చెట్టు మొత్తం తడిచేలా పిచికారి చేసుకోవాలి, పూత ఒకటే సారి రావడానికి 10 గ్రా. 13.0.45 / 5 గ్రా. ఫార్ములా 4 లీటరు నీటికి కలిపి నవంబర్లో, డిసెంబర్లో 15 రోజుల వ్యవధిలో పిచికారి చేసుకో వాలి, పూత మాల్ఫ ర్మేషన్ రాకుండా 20 పి.పి.ఎం. నాప్తలిన్ అసిటిక్ యాసిడ్ చెట్టు అంతా తడిచేలా పిచికారి చేసుకోవాలి. పువ్వు మొగ్గలు ఏర్పడడం డిసెంబర్ మాసంలో గమనిస్తాం కాబట్టి బూడిద తెగులు, తేనెమంచు పురుగ వ్యాపిస్తూ ఉంటాయి, రెండిటినీ సమర్థవంతంగా కంట్రోల్ చేసుకోవడానికి 1.5 గ్రా. ఏసిఫేటే ం 2.5 గ్రా. మ్యాన్కొజెబ్ లేదా 0.4 మి.లి. ఇమిడక్లోప్రిడ్ ం 1 గ్రా. కార్బండిజం / 1 మి.లి డైఫెన్కోనోజోల్ ఏదైనా ఒకటి లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకున్నట్లైతే సమర్థవంతంగా నివారించుకోవచ్చు. జనవరి మరియు ఫిబ్రవరి నెలలో పిందే ఏర్పడుతుంది కాబట్టి అది నిలబడాలంటే ప్లానోఫిక్స్ (ఎన్ఎఎ) 1ఎంఎల్/4లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. ఈ విధంగా సస్య రక్షణ చర్యలు తీసుకున్నట్లు అయితే పూత, పిందే దశలో బూడిద తెగులు,తేనమంచు పురుగు, పండు ఈగ మొదలగునవి సమర్థవంతంగా నివారించుకోని అధిక దిగుబడులు సాధించవచ్చును తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బికే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## విజయవంతంగా ముగిసిన "ఆడుదాం ఆంధ్ర" క్రీడా పోటీలు

మొదటి పేజీ తరువాయి

జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించడం పట్ల అధికార యంత్రంగానికి అభినందనలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ లాంటి ఐదు రకాల క్రీడా పోటీల్లో పెద్దఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయికి ఎంపిక ఇవ్వడం జరిగిందని, ఈ నెల 9వ తేదీ నుంచి వైజాగ్ లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో కూడా క్రీడాకారులు గెలుపొంది జిల్లాకు పతకాలు తీసుకురావాలన్నారు. జిల్లా యంత్రాంగం తరపున క్రీడాకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతపురం - సింగనమల మధ్య నిర్వహించిన కబడ్డీ మ్యాచ్ ను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వీక్షించారు. ఈ సందర్భంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ లాంటి ఐదు రకాల క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను జిల్లా కలెక్టర్ అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి బ్యాడ్మింటన్ బ్యాట్‌ని జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్డీవోలు ఓబులమ్మ, శంకర్, మెప్మా పీడీ విజయలక్ష్మి, డిఎస్డీవో నరసింహారెడ్డి, కబడ్డీ క్రీడాకారులు విశ్వనాథ్, రాజేశ్వరి, పిఈటి నాగరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యకు పరిష్కారం

**మొదటి పేజీ తరువాయి :** విద్యుత్ ట్రాన్స్ఫారం చుట్టూ కంచె వేయించారు. సమస్య పరిష్కారంతో కాలనీవాసుల వివరాలు మేరకు ఎన్నోసార్లు విద్యుత్ అధికారులకు సమస్య ఫిర్యాదు చేసిన సమస్యకు పరిష్కారం చూపలేదన్నారు. జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యకు పరిష్కారం చూపడం తో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

### పత్రికా రంగంలో సూర్య ది ప్రత్యేకమైన స్థానం

**మొదటి పేజీ తరువాయి :** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నేటి దినపత్రిక సూర్య విశేష ప్రజా ఆదరణ పొందుతోంద న్నారు. ఈ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య కేసాని రామకృష్ణ, రాయల్ సురేష్, మనిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### బిజేపిలోకి అరవై కుటుంబాలు చేరిక



**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలో హొసగుడ్డం గ్రామంలో దాదాపు అరవై కుటుంబాలు భారత ప్రధాని నరేంద్ర మోడి అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనులకు ఆకర్షితులై, అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వసుంధర, జిల్లా కార్యదర్శులు నాని, తిమ్మారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ హీరోజిరావు, మండల అధ్యక్షుడు గవేగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, జాతీయ ప్రసిక్షన్ జిల్లా కన్వీనర్ ఎన్‌సి శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వేణుగోపాల్ రాయ్, జాతీయ సభ్యత్వ అభాయాన్ జిల్లా కో కన్వీనర్ భీమసేన, నమామి గంగే జిల్లా కో కన్వీనర్ బోసుల రవీంద్ర, రాయదుర్గం పట్టణ ఉపాధ్యక్షుడు దబ్బడి అత్మానంద, రూరల్ కౌలు రైతుల అద్యక్షుడు ఆర్‌పి రాజు, న్యాయవాది శ్యామల, హరిత, విజయ్ కుమార్, అంజి, గోపాల్, అజ్జన్ తదితరులు పాల్గొన్నారు.

### భక్తితోనే మానవులకు మోక్షం - బండి క్రిష్టప్ప



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** శివ మాల స్వాముల దీక్ష పూజలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి క్రిష్టప్ప పాల్గొన్నారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ భగవంతుడిని భక్తితో పూజలు చేస్తూ భక్తు మార్గంలో ఉంటే మోక్షం సాధ్యమవుతుందని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకులు బండి క్రిష్టప్ప పిలుపునిచ్చారు. రాయదుర్గం పట్టణం జే.ఆర్.ఎస్. కాలనీలో శివమాల దీక్షాపరులు తుక్కేష్ స్వామి స్వగృహంలో శివదీక్షాపరులైన శివ స్వాములు దీక్ష పూజలు నిర్వహించారు. శివ స్వాముల ఆహ్వానం మేరకు ఆయన మిత్రుడు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ తో కలిసి శివ పూజా కార్యక్రమాలు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ మానవులైన మనం స్వార్థం విడనాడి మానవసేవే మాధవ సేవగా తమ వంతు సహకారంగా ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకుంటూ జీవనంలో భక్తి భావనతో ముందుకు సాగడం వల్ల జీవితం ధన్యమవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. శివ మాల దీక్షలో ఉన్న స్వాములు నిర్వహించిన పూజల్లో పాల్గొని సేవలు చేయడం తనకు ఎంతో ఆనందగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాటిల్ అజయ్ కుమార్ రెడ్డి, పలువురు శివమాల దీక్షపరులైన స్వాములు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకీ సేవ మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే నరసింహ స్వామి వారికి విశిష్ట పూజలు జరిపారు. స్వామి మూలమూర్తికి పంచామృతాభిషేకం, వివిధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు తీర్చారు. తదుపరి సతీ సమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపి ఉత్సవమూర్తులను భాజా భజంత్రీలు నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. తదనంతరం నరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపం వద్ద కొలువు తీర్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుందురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర, పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

### రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గాలికి

# ఫ్యాన్ రెక్కలు విరగడం ఖాయం

### మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు

**డి హీరేహల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం గాలి బలంగా వీస్తోందని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ రెక్కలు విరగడం ఖాయమని, చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్న ఆకాంక్ష అన్నివర్గాల వారు, రాష్ట్ర ప్రజలు కదం తొక్కారని, కనిపిస్తోందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఆయన డీ.హిరేహల్ మండల పరదిలో ని ఓబులాపురం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఆ గ్రామానికి చెందిన దాదాపు 150 కుటుంబాల వారు వైసిపి పార్టీ నుండి టిడిపిలోకి చేరారు. అనంతరం మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు విలేఖర్లతో మాట్లాడారు. రాయదుర్గం నియోజకవర్గంలో మూడునెలల వ్యవధిలో దాదాపుగా అయిదువేల కుటుంబాలను కొత్తగా పార్టీలోకి చేర్చుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఓబులాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీకి వార్ వన్ సైడ్ గా నడుస్తోందన్నారు. తాను ఏ గ్రామంలో పర్యటించినా ఉత్సాహంగా పార్టీలో చేరికలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడిని సి.ఎం.గా, రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులును ఎమ్మెల్యేగా గేలిపించడానికి నియోజకవర్గ ప్రజలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల వారు తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తున్నారన్నారు. టిడిపి విజయంతోనే తమకు భవిష్యత్తు ఉంటుందని బిసిలు, దళితులు, మైనార్టీలు నమ్ముతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి దుష్టపాలనలో రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడిందన్నారు. రాష్ట్రాన్ని జగన్ రెడ్డి నలుగురు రెడ్లకు



రాసిచ్చాడని ఆరోపించారు. జగన్ రెడ్డి కుటుంబంలో చంద్రబాబు చిచ్చు పెడుతున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. తల్లిని, చెల్లిని తరిమేసిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో టిడిపి - జనసెన కూటమి విజయాన్ని ఏ దుష్ట శక్తి ఆపలేదని హెచ్చరించారు. ప్రజాభిమానం మెండుగా ఉన్న టిడిపి - జనసేన కూటమి వచ్చే ఎన్నికల్లో 165 స్థానాలకు తగ్గకుండా విజయం సాధించడం ఖాయమని కాలవ శ్రీనివాసులు స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన అధ్యక్షుడు మంజునాథ, మండల కన్వీనర్ హనుమంత రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నాగల్లి రాజు, క్లస్టర్ ఇంచార్జ్ కాదలూరు మోహన్ రెడ్డి, ఎంపీటీసీలు గంగాధర, మొండి మల్లికార్జున, లాయర్ రామకృష్ణ, సోమన గౌడ, దురుగప్ప,బసప్ప, లాయర్ పంపాపతి, తాయప్ప, బసవరాజు, మహేష్, వెంకటేశు, దొడ్డ బసవ, తిప్పేస్వామి, రాజు, వన్నూరు స్వామి, వీరేష్, కొల్లారప్ప, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ నేరగాళ్లపై

# అనంత పోలీసుల పంజా

- బీహార్‌కు చెందిన ఇద్దరు సైబర్ నేరస్థుల అరెస్టు
- ఏఈపిఎస్ (ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టమ్ )ద్వారా ప్రజల బ్యాంకు ఖాతాల నుండీ నొక్కేస్తున్న వైనం
- స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సైబర్ ముఠా అరెస్టు వివరాలు మీడియాకు వెల్లడించిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

అనంతపురం పోలీసులు సైబర్ నేరగాళ్లపై పంజా విసిరారు. దేశ సరిహద్దుల్లో... దేశ నలమూలలా ఏ రాష్ట్రంలో ఎక్కడ దాక్కున్నా వదలడం లేదు. ఇదివరకే జమ్ము కాశ్మీర్, తమిళనాడు, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ఉంటూ సైబర్ నేరాలకు ఒడిగట్టిన నిందితులను అరెస్టు చేసిన అనంతపురం సైబర్ పోలీసులు తాజాగా బీహార్ రాష్ట్రానికి చెందిన ముఠాను అరెస్టు చేశారు. ఇంకొకరు అరెస్టు కావాల్సి ఉంది. ఏఈపిఎస్ (ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టమ్ ద్వారా గత మూడు నెలలో గుత్తి పోలీసు స్టేషన్ పరిధిలో సుమారు 50 మందికి పైగా మోసానికి గురైనట్లు ఎన్ సీ ఆర్ పీ పోర్టల్ లో ఫిర్యాదు చేశారు. ఈ కేసుల ఛేదింపుపై దృష్టి సారించిన పోలీసులు గుత్తి పోలిస్ స్టేషన్ లో క్రైం నెంబర్ 308/2023 కేసు నమోదు చేసి బీహార్ కు చెందిన ఇద్దరిని అరెస్ట్ చేశారు.

**ప్రస్తుతం అరెస్టయిన నిందితుల వివరాలు :**

1) నూర్ ఇస్లాం, వయస్సు 34 సం.లు, మహరాజ్పుర, పూర్ణియ జిల్లా, బీహార్ రాష్ట్రం

2) మహమ్మద్ ఇస్రాఫిల్, వయస్సు 29 సం.లు, పూర్ణియ జిల్లా, బీహార్ రాష్ట్రం

3) బబ్బుద్దిన్,పూర్ణియ జిల్లా, బీహార్ రాష్ట్రం పరారీలో ఉన్నాడు

ఈ ముఠా ఏఈపిఎస్ (ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టమ్ ద్వారా సైబర్ నేరాలకు పాల్పడిన తీరు :రిజిష్టర్ ఆఫీసుల వెబ్ సైట్ల ద్వారా డాక్యుమెంట్లను డౌన్లోడ్ చేసుకుంటారు. వీటిల్లో ఉన్న ఫింగర్ ప్రింట్స్, ఆధార్ కార్డు నంబర్లను సేకరించారు. విదేశాల నుండీ తెప్పించుకున్న కొన్ని కెమికల్స్ ఉపయోగించి బాధితుల వేలి ముద్రలు పోలిన నకిలీ వేలి ముద్రల నమూనాను తయారు చేసుకుంటారు

ఏఈపిఎస్ (ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టమ్ యంత్రాన్ని సిద్ధం చేసుకుని తద్వారా బాధితుడికి సంబంధించిన నకిలీ వేలి ముద్రలు, ఆధార్ నంబర్ సహాయంతో ఆధార్ నంబర్ తో అనుసంధానించబడిన బాధితుల బ్యాంకు ఖాతాల నుండీ రూ. 10 వేల చొప్పున సుమారు 300 మంది బ్యాంకు ఖాతాల నుండీ రూ.39,48,304/- లు ఈ ముఠా సభ్యులు కాజేశారు.ఈ విధంగా మోసం చేసిన సొమ్మును ప్రస్తుతం అరెస్టయిన ఇద్దరితో పాటు పరారీలో ఉన్న ఇంకో నిందితుడు కలసి సమానంగా పంచుకున్నారు. జిల్లాలో సైబర్ నేరాల ఛేదింపుపై పోలీసులు దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ కనుసన్నలలో సైబర్ సెల్ పోలీసులు సమర్థవంతంగా పని చేస్తున్నారు.

నిరుద్యోగ యువత, అమాయక ప్రజల కష్టార్జితాన్ని క్రిప్టో కరెన్సీ రూపంలో దేశ సరిహద్దులు దాటిస్తున్న సైబర్ నేరగాళ్ల ముఠా నాయకుడు మరియు దేశ విదేశాలలో ...సైబర్ నేరాలలో ఆరితేరిన కింగ్ పిన్ అనయతుల్లా ఖాన్ ఏ ఫర్హాన్ ను జమ్ము, కాశ్మీర్‌లో గత డిశంబర్‌లో అనంత పోలీసులు అరెస్టు చేశారు. వివిధ ప్రభుత్వ విభాగాల ఉన్నతాధికారుల పేరున ఫేక్ కాల్ / మెసేజీలతో సైబర్ నేరాలకు ఒడిగడుతున్న కీలక నిందితుడైన రాజస్థాన్ రాష్ట్రంకు చెందిన రిజ్వాన్ ను అదే ప్రాంతానికి వెళ్లి అనంతపురం ఒన్ టౌన్ పోలీసులు ఈ ఏడాది జనవరి రెండవ వారంలో అరెస్టు చేశారు. మహిళల ఫోటోలను ప్రొఫైల్ పిక్ గా పెట్టుకుని వాట్సాప్ ఛాటింగ్ ద్వారా పరిచయం కావడం... ఆ తర్వాత న్యూడ్ వీడియోలు పంపి అవతలి వ్యక్తుల వీడియో ఫోటోలను సేకరించి సదరు ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానంటూ డబ్బు డిమాండ్ చేసి మోసాలకు పాల్పడటంలో రిజ్వాన్ ఆరితేరాడు. ఇదే కేసులో తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరుకు చెందిన విజయలక్ష్మి అనే మహిళను అంతకు మునుపే అరెస్టు చేశారు. ఇళ్ల తాళాలు పగులగొట్టి పగలు దొంగతనాలలో ఆరి తేరి 5 రాష్ట్రాలలో 80 కి పైగా కేసులు ఉన్న మోస్ట్ వాంటెడ్ నేరగాడైన మహారాష్ట్రకు చెందిన లికన్ కులకర్ణి ఏ సచిన్ మానే గత డిశంబర్ లో గుంతకల్ ఒన్ టౌన్, సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు జార్ఖండ్ రాష్ట్రంలో ఫిస్టోల్ కొనుగోలు చేసి భూ సెటిల్మెంట్లు బెదిరింపులకు పాల్పడుతున్న ముఠాను గత నవంబర్ నెలలో గుత్తి పోలీసులుఅరెస్టు చేశారు. కొరియర్ పేరున మోసాలకు పాల్పడిన ఇద్దరు ఉత్తరప్రదేశ్ నేరస్తులపై మూడ్రోజుల కిందట చర్యలు చేపట్టిన పోలీసులు

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్ ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ జమ్మూ కాశ్మీర్, తమిళనాడు, రాజస్థాన్, మహారాష్ట్ర, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు వెళ్లిన అనంత పోలీసు బృందాలకి సహకారం అందించారు. వీరందర్నీ జిల్లా ఎస్పీ అభినందించారు.




## వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోండి

### - జిల్లా ఎస్పీ కే.కే.ఎన్ అన్బురాజన్

సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ కే.కే.ఎన్ అన్బురాజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, వేలి ముద్రలను వివిధ మార్గాల ద్వారా సేకరించడం... సదరు వివరాలను ఉపయోగించి మీ యొక్క ఖాతా నుండి డబ్బులను డ్రా చేసే పద్ధతి అయిన ఏఈపిఎస్ (ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టమ్ ) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మీ ఖాతా, వేలి ముద్రల వివరాలను ఉపయోగించి మీ ఖాతా నుండి డబ్బులను డ్రా చేసుకుంటున్నారు. ఈ విధమైన డబ్బును డ్రా చేసే పద్దతినే ఏఈపిఎస్ (ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టమ్ అని అంటారు. ఏఈపిఎస్ ద్వారా డబ్బులను పొందటం కోసం మీ ఖాతాకు లింకు అయిన ఆధార్ కార్డు వివరాలతో పాటు మీ వేలి ముద్రలు అవసరం. ఈ ఏఈపిఎస్ (ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టమ్ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడైతే ఏటీఎం సౌకర్యం అందుబాటులో ఉండదో ఆ ప్రాంతాలలో నగదును ప్రజలు తీసుకోవడం కోసం కల్పించారు. ఈ రకంగా నగదును 10,000/- లోపు మన సౌకర్యం నిమిత్తం డ్రా చేసుకునే అవకాశాన్ని కల్పించారు. ఈ రకంగా బ్యాంక్ ఖాతా ను బట్టి ఎన్ని సార్లయినా సైబర్ నేరగాళ్లు ఈ సౌకర్యాన్ని వినియోగించి ఖాతా దారుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు.



## ఆక్రమణలు.. అక్రమ కట్టడాలు తొలగింపు

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్థానిక అతి పురాతనమైన భైరవ నాగలింగేశ్వర స్వామి కొండకు వెళ్లే దారి అడ్డుగా ఉన్న ఆక్రమణలు ఎట్టకేలకు పంచాయతీ శనివారం అధికారులు తొలగించారు. ఆలయానికి వెళ్లే దారికి ఇరువైపులా అక్రమంగా కట్టడాలు ఏర్పాటు చేయడంతో ఇది ముదిరి పలువురు రోడ్డు పైకి వచ్చి స్వచ్ఛందంగా ధర్నాలు దిగడంతో దీంతో ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళింది వెంటనే గ్రామ సర్వే రిపోర్ట్ ప్రకారం ఆలయానికి వెళ్లే ఇరువైపులా ఉన్న క్రమ కట్టడాలని శనివారం కూల్చివేశారు. దీంతో పలువురు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు



నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి హరిహరపుత్ర దేవాలయంలో శనివారం కావడంతో వేకుమ జామున నాలుగు గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. స్వామివారిని దర్శించుకునేందుకు అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తాదులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. అనంతరం ఆలయ గురు స్వాములు మాట్లాడుతూ ఈ హరిహరపుత్ర దేవాలయంలో ప్రతి శనివారం భజన కార్యక్రమం చేపట్టి వచ్చిన భక్తాదులందరికి ఈ దేవాలయం నుండి దీక్షా కార్యక్రమం చేపడుతున్నారని తెలియజేశారు. మాల ధరించిన ప్రతి ఒక్క స్వామి దర్శించుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బక్కాదులు మాల ధరించిన వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 21న కదిరిలో సీతారాముల కళ్యాణ మహోత్సవం

### – ప్రచారథం ద్వారా గ్రామాల ప్రజలకు ఆహ్వానం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్: ఈనెల 21న కదిరి పట్ట ణంలోని బాలుర కళా శాల మైదానంలో అయోధ్య సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ రామ్మోహన్ తెలిపారు. ఇందులో భాగంగా శనివారంప్రచార రథం మండల సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం కేంద్రంలో ప్రజలను ఆహ్వానించారు. అయోధ్య శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ఆహ్వానం కార్యక్రమంలో భాగంగా 4వ రోజు సీతారాముల వారి పూజలు అనంతరం రథం నంబులపూల కుంట నుండి బయలు దేరింది. ఈ కార్యక్రమం లో రథయాత్ర ప్రముఖ్ గొడ్డెండ్ల వెంకటేష్, రథయాత్ర మండల ఇంచార్జ్ రామ్మోహన్, చంద్రమోహన్ రెడ్డి, గురివి రెడ్డి, షమీవుల్లా, బాబ్జాన్, నాగరాజు, హర్షవర్ధన్, సుధాకర్ రెడ్డి, రామ భక్తులు పాల్గొన్నారు.

## వాల్మీకుల ఎస్టీ జాబితా పునరుద్ధరణ కోసం పోరాడుతాం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వాల్మీకుల ఎస్టీ జాబితాలో పునరుద్ధరణ కోసం ఢిల్లీలోని పాలక పక్షాలకు వినపడేలా పోరాడుతామని వాల్మీకి సంఘం నాయకులు పేర్కొన్నారు. శనివారం నగరంలో రుద్రంపేటలో ఉన్న వాల్మీకి కళ్యాణ మండపంలో అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు తోట ముక్క రన్న, కొత్త పల్లి సురేష్, జూటూరు రమేష్, రేనాటి శ్రీ నివాసులు, రామాంజనేయులు, రామకృష్ణ, చిల్లా లక్ష్మీ నారాయణ, పోతు బాల ఓబులేసు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాల్మీకులు గతంలో ఎస్టీ జాబితాలో ఉండే వారిని, ప్రస్తుతం బీసీ జాబితాలో కొనసాగడం వల్ల రిజర్వేషన్లలలో సరైన న్యాయం జరగడం లేదని తెలిపారు. నాలుగున ఆదివారం వాల్మీకి కళ్యాణ మండపంలో వాల్మీకి సంఘం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నుకునే సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా వాల్మీకి బోయలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## 29న అనంతలో ప్రజా చైతన్య సభ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :ఈనెల 29న అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో ప్రజా చైత న్య సభ నిర్వహిస్తున్నట్లు ప్రజా రక్షణ సమితి అధ్యక్షులు శ్రీరాములు తెలిపారు. శని వారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రజా చైతన్య సభ కరపత్రాలను ఆయన ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల ఇన్చార్జ్ సామ్రాట్ మధు, బేడ బుడగ జంగం సం ఘం నాయకులు అంజి, మల్లి, రజక సంఘం నాయకులు కసాపురం ఆంజనేయులు, వడ్డెర సంఘం నాయకులు కుల్లాయప్ప, అంజి, హనుమంతు, ఇమామ్, షరీఫ్ తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రాయలసీమలో పెండింగ్లో ఉన్న సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు జరుగుతున్న అన్యాయంపై ఈ సభలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన తెలిపారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, వడ్డెర ,వాల్మీకులని ఎస్టీ జాబితాలో చేర్చాలని అనేక సంవత్సరాలుగా పోరాడుతు న్నా ప్రభుత్వాలలో చలనం లేదన్నారు బీసీ కార్పొరేషన్ ద్వారా రజక కార్పొరేషన్ గాని ఒక్క పైసా బడ్జెట్ కేటాయించకపోవడంతో రజకులకు తీవ్రంగా నష్టం జరుగుతోందన్నారు. ఈ పరిస్థితులలో రాజకీయ పార్టీలు ఎస్సీ బీసీ మైనారిటీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ నిర్వహిస్తున్న ప్రజా చైతన్య సభకు పెద్ద ఎత్తున ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీ ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## 6న కోడిపల్లిలో కొల్లాపూరి శ్రీమహాలక్ష్మికి జ్యోతుల ఉత్సవాలు..

అగళి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోడిపల్లి గ్రామం లో ఈనెల 5 నుంచి మూడు రోజుల పాటు కొల్లాపూరి మహాలక్ష్మి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సోమవారం కొల్లాపూరి మహాలక్ష్మి ని రత్నగిరి గ్రామం నుంచి ఊరేగింపు గా మేళతాళలతో కోడిపల్లి గ్రామానికి తీసుకొచ్చి పట్టంగా కూర్చోపెట్టనున్నారు. మంగళవారం అమ్మవారిని వివిధ పూలమాలలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించనున్నారు మహిళలు భక్తి శ్రద్ధలతో బియ్యం పిండి తో చేసిన సెలిమిడిని జ్యోతులుగా చేసి అమ్మవారికి అర్పించనున్నారు. మూడవ రోజు బుధవారం అమ్మవారిని గ్రామం లో పురవిధులగుండా ఊరేగింపు చేపట్టి అనంతరం అమ్మవారిని రత్నగిరి దేవాలయానికి చేర్పించనున్నారు.



## గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ఎదురుదొన గ్రామ సచివాలయం నూతన భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామ సచివాలయాల ద్వారానే గ్రామ స్వరాజ్యం తీసుకురావచ్చు అని దృఢంగా నమ్మిన వ్యక్తి అన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ సచివా లయ వ్యవస్థలను తీసుకువచ్చి ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని సచివాలయా ల ద్వారానే అమలు పరచడం జరుగుతు న్నదన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూసే విధంగా రాష్ట్రంలో ప్రజారంజక పరిపాలన కొనసాగుతున్నదన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలోనే 98.55శాతం పైచిలు కు హామీలను అమలు పరచి ప్రజల మన్న నలు పొందుతున్న ఏకైక ముఖ్యమంత్రిగా పేరొందారన్నారు. ప్రతి ఏడాది సంక్షేమ క్యాలెండర్ ను విడు దల చేసి చెప్పిన తేదీకి చెప్పిన సమయానికి డి బి టి ద్వారా గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో 2.30 లక్షల కోట్లకు పైగా లబ్ధిదారుల ఖాతాలో నేరు గా జమ చేయడం జరిగిందన్నారు. కులం, మతం, వర్గం పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదానికి లబ్ధి చేకూరే విధంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఒకనాడు కేవలం ఇన్ కమ్ సర్టిఫికెట్ కాని, క్యాస్ట్ సర్టిఫి కెట్ కాని కావాలి అంటే మండల ఆఫీసుల చుట్టూ రెండు మూడు రోజులపాటు తిరగవ లసి వచ్చేదన్నారు. అయితే ఇప్పుడు ఇంటి వద్ద నుండే వాలం టీర్ ద్వారా అప్లికేషన్ పెట్టుకున్న 48 గంట ల్లోపు వాలంటీర్ ఇంటి కి తీసుకు వచ్చి లబ్ధిదారులకు అందజేస్తు న్నారన్నారు. ఇవన్నీ పచ్చ పార్టీకి కానీ, పచ్చ మీడియా కానీ కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ప్రతి క్షణం ప్రజలను ఏదో విధంగా మోసం చేసి అధికారం దక్కించు కోవాలి అన్న ఉద్దేశంతో ఒక ఒప్పందాన్ని పదే పదే చెబుతూ నిజం చేయాలని చంద్ర బాబు నాయుడు, వారి దత్తపుత్రుడు ప్రయత్నిస్తున్నారన్నారు. వీటన్నిటినీ ఏమాత్రం లెక్క చేయ కుండా కేవలం అభివృద్దే ప్రామాణి కంగా జగన్మోహన్ రెడ్డి ముందుకెళ్తున్నార న్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలతో జగనన్న ప్రజలకు మంచి చేస్తా రని, ఆ విశ్వాసాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రజల్లో నిలుపుకు న్నారన్నారు. వారికి ప్రజ లంతా అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో ఆదినారా యణ ,ఎంపీపీ ఈటె రాము, కేశవ, సిద్ధారెడ్డి, సర్పంచులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోర్టు కేసులకు సత్వర పరిష్కారం : జిల్లా జడ్జి జి.శ్రీనివాస్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** కోర్టు కేసులకు సత్వర పరిష్కారం ఎంతో అవసరమని జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం అనంతపురం నగరంలో ఉన్న జిల్లా కోర్టులో క్రిమినల్ కేసులకు సంబంధించి అనంతపురం, శ్రీ సత్యసాయి ఉమ్మడి జిల్లాల సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా ఎస్పీ ఎస్వీ.మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసుల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై, సమన్వయం చేసుకునే విధానంపై రెవెన్యూ శాఖకి, పోలీస్ శాఖకి జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో భాగంగా ఫోక్సో, ఇతర కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించడంపై సమావేశం నిర్వహించారు.

### 10న వర్క్ షాప్ ఫర్ యంగ్ అడ్వకేట్స్

ఈనెల 10వ తేదీన అనంతపురం నగరంలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో వర్క్ షాప్ ఫర్ యంగ్ అడ్వకేట్స్ పేరుతో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఒక వర్క్ షాప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వర్క్ షాప్ కి ముగ్గురు సుప్రీంకోర్టు జడ్జిలు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, 6 మంది హైకోర్టు జడ్జిలు, బార్ కౌన్సిల్ చైర్మన్, సభ్యులు హాజరుకానున్నారు. వర్క్ షాప్ లో పాల్గొనే విఐపి లకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, జేఎన్టీయూ రిజిస్ట్రార్ శశిధర్, సమన్వయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తితోనే మానవులకు మోక్షం : బండి క్రిష్టప్ప



రాయదుర్గం టౌన్ న్యూస్ : మానవులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ భగవంతుడిని భక్తితో పూజలు చేస్తూ భక్తు మార్గంలో ఉంటే మోక్షం సాధ్యమవుతుందని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పిలుపునిచ్చారు. శనివారం రాయదుర్గం పట్టణం జే.ఆర్.ఎస్. కాలనీలో శివమాల దీక్షాపరులు తుకేష్ స్వామి స్వగృహంలో శివదీక్షాపరులైన శివ స్వాములు దీక్ష పూజలు నిర్వహించారు. శివ స్వాముల ఆహ్వానం మేరకు ఆయన మిత్రుడు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ తో కలిసి శివ పూజా కార్యక్రమాలు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ మానవులైన మనం స్వార్థం విడనాడి మానవసేవే మాధవ సేవగా తమ వంతు సహకారంగా ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకుంటూ జీవనంలో భక్తి భావనతో ముందుకు సాగడం వల్ల జీవితం ధన్యమవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. శివ మాల దీక్షలో ఉన్న స్వాములు నిర్వహించిన పూజల్లో పాల్గొని సేవలు చేయడం తనకు ఎంతో ఆనందగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాటిల్ అజయ్ కుమార్ రెడ్డి, పలువురు శివమాల దీక్షపరులైన స్వాములు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలతో రోడ్డెక్కిన రైతన్నలు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, అప్రకటిత విద్యుత్ కోతలతో పాటు లోవోల్టేజ్ సమస్య కారణంగా వ్యవసాయ బావులు కింద సాగు చేసిన సుమారు 300 ఎకరా లలోని పంటలు దెబ్బ తిన్నాయని, వ్యవ సాయ మోటార్లు కాలి పోయి తీవ్రంగా నష్టపో యామని గుంజేపల్లి, గుడ్డం పల్లి తండా, మంగళమడక, ముది గుబ్బ పాతూరికి చెంది న ప్రజలు, రైతులు శనివారం జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశా రు. సుమారు వారం రోజులుగా విద్యుత్ సరఫరా ఆగిపోవడం తో పంటలు దెబ్బతింటున్న విషయాన్ని కార్యాలయంలో ఫిర్యాదు చేసిన స్పందించడం లేదన్నారు. ప్రభుత్వం రైతాంగానికి 9 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు ప్రకటిస్తున్న రైతాంగ అవసరాల నిమిత్తం రోజుకు ఒక గంట సైతం విద్యుత్ సరఫరా కావడం లేద న్నారు. లక్షలాది రూపా యలు వ్యయం చేసి సాగు చేసిన పంటలు కళ్లెదుటే దెబ్బతింటుండగా ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నా మన్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు రైతుల సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతాంగం ఎదుర్కొం టున్న విద్యుత్ సమ స్యలను మూడు రోజు లలోగా పరిష్కరి స్తామని ఏడి బాలసు బ్రమణ్యం వారికి హామీ ఇచ్చారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న లైన్మెన్లపై చర్యలు తీసుకుంటామన్నారు.



# ఎన్ని పార్టీలు ఏకమైనా వైఎస్సార్సీపీదే విజయం

**- మంత్రి ఉషాశ్రీ చరణ్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఏకమైనా సరే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ దే విజయమని, మళ్ళీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహిస్తారని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, సమన్వయకర్త ఉషా శ్రీ చరణ్ తెలిపారు. మండలం లోని నడింపల్లి, కేతగాని చెరువు, చాలకూరు, బ్రాహ్మణ పల్లి, పంది పర్తి, ఈదుళ బలాపురం గ్రామాల్లో జరిగిన ఆత్మీయ పలకరింపు కార్యక్రమం లో మంత్రి పాల్గొన్నారు. గ్రామాల్లో పార్టీ శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత టీం హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికే పథకాలు అందేవని ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సచివాలయ వ్యవస్థ ద్వారా అన్ని వర్గాల వారికి పథకాలు నిష్పక్షపాతంగా అందుతున్నాయన్నారు. అభివృద్ధి తో పాటు చెప్పిన సమయానికి పథకాలు అమలు చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. టీడీపీ, జనసేన ల మధ్య సఖ్యత లేదని వారి చీకటి ఒప్పందాన్ని ఆ పార్టీల క్యాడర్ తో పాటు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నియోజకవర్గం లో ప్రజలకు అందుబాటులో ఉంటానని వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. అనంతపురం లో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొంటున్న సిద్ధం కార్యక్రమానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకట రత్నం, జెడ్పీటీసీ అశోక్, ఎంపీపీ గంగమ్మ, వైస్ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి, సర్పంచ్ లు మమతా, లలితమ్మ, ఎర్రమ్మ, రామక్క, రామాంజినేయులు, జీలాన్ ఖాన్, నాయకులు లక్ష్మి నరసప్ప, ఆది నారాయణ రెడ్డి, గజేంద్ర, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు నాగభూషణం రెడ్డి, జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్‌కు గ్యారెంటీ పథకాలతో ఆర్థికాభివృద్ధి

**-రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యం**
**-చేనేతలకు ఆర్థిక చేయూత కల్పించాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించండి**



**ధర్మవరం మేజర్ న్యూస్.** రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటేనే ఈ రాష్ట్రం అభివృద్ధి బాటలో పరుగులు తీస్తుందని ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకుదిగ్యారెంటీకార్యక్రమాన్ని ధర్మవరం పట్టణంలో గల చంద్రబాబునగర్,శాంతి నగర్ లో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటా ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి భవిష్యత్తుకు గ్యారంటీకి సంబంధించిన సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేసి ఆ పథకాల వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా తమ బిడ్డలు ఉద్యోగాల్లో రాణించాలన్న మహిళలంతా తెలుగుదేశం పార్టీకిఅండగా నిలవాలని పిలుపునిచ్చారు . భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి అందే విధంగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని రానున్న ఐదేళ్లలో ప్రజలకు మంచి విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాబోతున్నాదంటే మీ అందరి ఆశీర్వాదం వల్లేనన్నారు. రాష్ట్రంలో వైసిపి అరాచకాలకు అంతే లేకుండా పోతుందని అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గంలో భూదందాలు,అక్రమ ఇసుక దందాలతో పట్టణ ప్రజలు విసిగి వేసారి పోయారని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలందరూ సంసిద్ధులయ్యారని ఈ సందర్భంగా తెదేపా నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య పట్టణ అధ్యక్షులు సుధాకర్, 25 వ వార్డు ఇంచార్జ్ భీమినేని ప్రసాద్ నాయుడు, మారుతి హోటల్ స్వామి, శీలామూర్తి, సంజీవ రాయుడు, కుళ్లాయప్ప, బొట్టు కిష్ట, రాళ్లపల్లి షరీఫ్, గంగారపు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏడీసీసీ బ్యాంకు వార్షికోత్సవ వేడుకలు




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల ధర్మవరం ఎడిసిసి బ్యాంక్ వసంతోత్సవాల వేడుకలను బ్యాంకు మేనేజర్ నాగార్జున ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈ స్టాంపులో అదనపు రుసుము లేదు, సత్వర సేవలు, మీ ఆస్తికి రక్షణ కవచం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మా బ్యాంకు ఆదివారము రోజు కూడా పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పురుషోత్తం, నాగవేణి, రహమతుల్లా, బ్యాంకు సిబ్బంది ప్రేమ్ కుమార్, సునీల్ కుమార్, లక్ష్మీప్రసన్న, సొసైటీ సిబ్బంది సీఈవోలు- ఎస్. నారాయణస్వామి గొట్లూరూ, దామోదర్ తాడిమర్రి, బి. నరసరావు దామాజీ పల్లి, జి. మహేష్ కనగానపల్లి, జి. పృథ్వి నిరంజన్ రెడ్డి బత్తలపల్లి వారు పాల్గొన్నారు.

## గాంధీనగర్ రైల్వే గేట్ వంతెన మార్గం మూసివేత



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని గాంధీ నగర్ రైల్వే గేట్ వంతెన మార్గం ఈనెల నాలుగవ తేదీ నుంచి 23వ తేదీ వరకు వందన మార్గం మూసివేస్తున్నట్లు అనంతపురం ఎస్ ఎస్ ఈ విభాగం అధికారి రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు స్టేషన్ మాస్టర్ నరసింహా నాయుడు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణము నుంచి రైల్వే స్టేషన్ తో పాటు కొత్తపేట చికిచెర్ల ప్రాంతాలకు ఈ మార్గంలోనే రాకపోకలు జరిగేవి వంతెన వద్ద ఎక్స్టెన్షన్లు పనులు చేపట్టేందుకు వంతెనమార్గం మూసివేస్తుండడంతో ఇతర మార్గాలలో వాహనదారులు రాకపోకలు చేయాల్సి ఉందని వారు తెలియజేశారు. కావున పట్టణ గ్రామీణ ప్రజలు గ్రహించాలని వారు తెలిపారు.

## చేతి వృత్తుల ఐక్య వేదిక పార్టీ ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా నీలూరి రుషింగప్ప



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే అభ్యర్థిగా చేనేత (తొగట) వర్గానికి చెందిన నీలూరి రుషింగప్పని జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున శనివారం ప్రకటించడం జరిగింది జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గా బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు గా తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేనేత బీసీ కుల సంఘాలలో ముప్పై సంవత్సరాల నుండి అణగారిన వెనుకబడిన వర్గాల కోసం అను నిత్యం సేవా కార్యక్రమాలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ప్రభుత్వ పతకాలు అందే విధంగా అలుపెరగని పోరాటం ప్రజల కోసం పని చేయడం జరిగింది. ఈ పోరాటం వల్లనే ఈ అవకాశం వచ్చింది అని తెలిపారు. ధర్మవరం లో అత్యధికంగా చేనేత వర్గానికి చెందిన ఓట్లు ఉన్నాయి. కాబట్టి ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే చేనేత కష్టాలు తీర్చి అబివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**రామగిరి మేజర్ న్యూస్:** అక్కమ్మ అమ్మ వారి ఆధ్వర్యంలో రామగిరి మండలంలో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేషణ స్పందన లభించింది. అనంతపురానికి చెందిన కిమ్స్ సవేరా హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది అని రామగిరి కట్టింటి గౌడ్లు తెలిపారు. ముఖ్యంగా గుండెకు సంబంధించిన ఈసీజీ వంటి అధునాతన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపు ఈ వైద్య శిబిరానికి 200 మంది దాకా వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్కమ్మ దేవాలయ పూజారులు రామగిరి గ్రామస్తులు పాల్గొన్నారు

## జాతీయ రహదారి భద్రతపై అవగాహన సదస్సు



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :**మండల పరిధిలోని శ్రీ జ్యోతి హై స్కూల్ నందు విద్యార్థులకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై అవగాహన సదస్సు కదిరి మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ డి.వరప్రసాద్ కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా డ్రైవర్ అజాగ్రత్త వాహన యాంత్రిక లోపములు సరైన రహదారులు లేనందున మరియు ఇతర రోడ్డు వినియోగదారులు రోడ్డు నియమాలు పాటించడం అందిన ప్రమాదంలో జరుగుచున్నవి.కనుక విద్యార్థులు వాహనాల మీద మోజుతో అతివేగంగా నడపడం హెల్మెట్ లేకుండా సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలను నడపవద్దు అన్నారు.జ్యోతి హై స్కూల్ కరస్పాండెంట్ ధర్మతేజ మాట్లాడుతూ ప్రయాణంలో నిర్లక్ష్యము ప్రమాదాల లక్ష్యమని,అది మీ కుటుంబానికి కష్టం నష్టమని, అతివేగము పరమ ప్రమాదము.కాబట్టి భద్రత మిమ్మల్ని రక్షిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగ పెద్దిరాజు, కాటమయ్య,శంకరయ్య, రాజశేఖర్,కానిస్టేబుల్ సురేష్,భాష, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను తీర్చిన సవితమ్మ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలో ఎగువగడ్డ, రెడ్డివారి వీధి, పాత పోస్టాఫీస్ కాలనీలో తాగునీటి సమస్య ఉండడంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ శనివారం నాలుగు ట్యాంకర్ల ద్వారా ఉచిత మంచినీటి సరఫరాను అందజేశారు. ఈ సంద ర్భంగా కాలనీ వాసులు సవితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అద్వానికి భారతరత్న ఇవ్వడం ఆనందదాయకం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భారత మాజీ ఉప ప్రధాని బిజేపి పితామహుడు లాల్ కిషన్ అద్వానికి భారతరత్న అవార్డు ఇవ్వడం ఆనందదాయకమని సత్యసాయి జిల్లా బిజేపి అధ్యక్షుడు జిఎం శేఖర్ అన్నారు. నిన్నటి రోజున కేంద్ర ప్రభుత్వం భారత మాజీ ఉప ప్రధాని అయిన లాల్ కిషన్ అద్వానికి భారతరత్న అవార్డును ప్రకటించడం జరిగింది. దీనిపై ఆయన స్పందిస్తు రామజన్మ భూమి పోరాట యోధునిగా, అయోధ్యలో రామమందిర నిర్మాణం కోసం రథయాత్ర చేపట్టి యావత్ ప్రపంచాన్ని కదిలించిన మహోన్నతమైన వ్యక్తి అద్వాని అని ఆయన కృషి వల్లే బిజేపి పార్టీ అధికారంలోకి రాగలిగిందని ఆయన అన్నారు.

## జయహో బిసి సభకు తరలిరండి



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ ఆవరణలో జరుగుతున్న జయహో బిసి సభకు తరలిరావాలని మండల బీసీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు ప్రియతమ నాయకులు పరిటాల సునీతమ్మ , జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య హాజరవుతారు. కావున మండలంలో గల ప్రతి ఒక్క బిసి సోదరుడు ఈ కార్యక్రమంలో పాల్గొని, సభను విజయవంతం చేయాల్సిందిగా మండల బిసి తెదేపా నాయకులు కోరడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంకే అమరేంద్ర, ఏజ్జే శంకరప్ప, ఈడిగ చెన్నకేశవ గౌడ్, బెస్త నాగార్జున, కోళ్లసూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయండి

### - సర్పంచుల సంఘం పిలుపు

ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఈనెల 6న విజయ వాడలో జరగనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని సర్పంచుల సంఘం, పుట్టపర్తి నియోజ క వర్గ అధ్యక్షులు శంకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. పంచాయతీరాజ్ చాం బర్ జాతీయ అధ్యక్షు డు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం జరుగునున్నట్లు చెప్పా రు. గ్రామ పంచాయతీ నిధులు మళ్లింపు, తది తర ప్రధాన డిమాండ్ల సాధన కోసం చేపడు తున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సర్పం చులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. విలేకరుల సమావేశం లో వెంకటాపురం, ఎంపీటీసీ శ్రీనివాసులు, ధారా నాగేంద్ర పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తకు ఆర్థిక సాయం



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలం లోని గోపే పల్లి తండాకు చెందిన దేవ్లానాయక్ ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతోంది. తాను ఆర్థికంగా ఇబ్బందులు గురవుతున్న విషయా న్ని నల్లమాడ మండ లానికి చెందిన వైసీపీ యువ నాయకుడు టీడీ కృష్ణ సుమన్ రెడ్డిని ఇంటి నిర్మాణం కొరకు ఆర్థిక సాయం చేయాలని కోరారు. స్పందించిన యువ నాయకుడు టిడి కృష్ణ సుమన్ రెడ్డి రూ. 30 వేల రూపాయలు దేవ్లా నాయక్ కు ఆర్థిక సాయం అందించారు. దేవ్లానాయక్ మాట్లా డుతూ ఇంటి నిర్మాణం కొరకు 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన టిడి కిట్టు రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అడిగిన ఆర్థిక సాయం చేశారని, నా కుటుంబం మొత్తం టిడి సుమన్ రెడ్డికి వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

### - ట్రాన్స్ కో ఏఈ చంద్ర నాయక్

అమడగూరు, మేజర్ న్యూస్ : అమడగూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న టువంటి గ్రామాలకు నేడు ( ఆదివారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్ప డినట్లు ట్రాన్స్ కో ఏఈ చంద్ర నాయక్ శని వారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఏఈ చంద్ర నాయక్ మాట్లాడుతూ అమడగూరు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యు త్తు సరఫరా నిలిపివే స్తున్నట్లు ఆయన తెలి పారు. సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ పనులు ఉన్నందు వలన విద్యుత్ సరఫరా నిలిపివేస్తు న్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు సహకరించా లని ఆయన కోరారు.

## 8న తాలుకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కమిటి ఎంపిక

### - జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భాస్కర్ రెడ్డి



మడకశిర మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగు ల సంఘం మడకశిర తాలుకా కమిటీని 8 తేదిన ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి , ఉపాధ్యక్షులు గోవిందప్పలు తెలిపారు. ఈనేపథ్యంలోనే శనివారం పట్టణంలోనిరోడ్లు భవనాల అతిథి గృహ ఆవరణంలో పెనుకొండ తాలూకా అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో సన్నాహక సన్నద్ధత సమావేశము ఉద్యోగులు ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో మడకశిర మునిసిపల్ ఉద్యోగులు, పంచాయతీరాజ్, రెవెన్యూ, వైద్య , రోడ్లు భవనాలు శాఖా సిబ్బంది, ఇతర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం జిల్లా అధ్యక్షుడిని పలు శాఖల ఉద్యోగులు సన్మానించారు. జరిగినది.

## మంత్రి పెద్దిరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన మాజీ ఎమ్మెల్యే

రొళ్ల, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మెంబర్ రఘువీరా రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే సుధాకర్ డిమాండ్ చేసారు. పదవుల కోసం ఏనాడు రఘువీరా రెడ్డి అశపడలేదు. రాహుల్ గాంధీకి అవమానం జరిగిందనీ రఘువీరా రాజకీయాల్లోకి ఎంట్రీ అయ్యినట్లు తెలిపారు. రఘువీర ప్రజలకు చేసిన సేవను గుర్తించి పదవులు వచ్చాయన్నారు. రఘువీరా రెడ్డి ఎలాంటి అవినీతి ఆరోపణలు చేయలేదని క్లీన్ చిట్ వచ్చిందన్నారు. మడకశిర నియోజకవర్గం రాజకీయాలను గాడిన పెట్టడానికే రఘువీరా వచ్చినట్లు తెలియ జేశారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి పల్లె బాట మడకశిర నుంచి ప్రారంభించారు.అదే బాటలో తనయురాలు షర్మిల 5వ తేదీ మడకశిర నుంచి పల్లెబాట ప్రారంభిస్తారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైస్సార్, రఘువీరుని అభిమానులు నియోజకవర్గం నలమూలల నుండి తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.



## ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి : జడ్పీటీసీ



రొళ్ల, మేజర్ న్యూస్ : ప్రభుత్వసుపత్రుల్లో ఆర్థికంగా స్తోమత లేని రోగులకు ఉచితంగా అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ అనంతరాజు, సీనియర్ వైద్యులు దివాకర్ సూచించారు. శనివారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనానికి మెడికల్ ఆఫీసర్ సృజన అధ్యక్షతన జడ్పీటీసీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనం నిర్మా ణం సౌకర్యాలకు సంబందించి నాడు - నేడు కింద రూ.1.78 కోట్లు నిధులు మంజూరు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్పీటీసీ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విదంగా సీ ఎం జగన్ మోహన్ రెడ్డి నాడు నేడు ద్వారా విద్య, వైద్య సదుపాయాల్లో అనేక మార్పులు చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించినట్లు తెలి పారు.. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు సదుపాయాలు కల్పించినట్లు ప్రజలు కూడ ఉపయోగించు కోవాలన్నారు. గత ప్రభుత్వంలో ఆసుపత్రుల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ఏలాంటి చర్యలు తీసుకోలేక పోవడం తో ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వైసీపీ ప్రభుత్వంవచ్చిన తరువాత అన్ని సౌకర్యాలు కల్పించి డాక్టర్లను నియమించి పేద రోగులగు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. అదే విదంగా ప్రతి శుక్రవారం ఆరోగ్య పరీక్షలకు వచ్చే గర్భవతులకు తన వంతు సాయంగా భోజనం ఏర్పాటు చేయనున్నట్లు జడ్పీటీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వినర్ నరసింహ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ నాగేంద్ర, ఆసుపత్రి వైద్యులు డెంటల్ సుజిత, సర్జన్ ఆపరేషన్ వైద్యులు స్వామి, పిల్లల డాక్టర్ రెడ్డి, గైనిక్ వైద్యులు మహబూబ్ చాంద్, జనరల్ మెడిసిన్ వైద్యులు సోయబ్, కులదీప్, ఆసుపత్రి సిబ్బంది, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దగా డీఎస్సీలతో నిరుద్యోగుల్ని మోసం చేయలేవ్..

### - ప్రభుత్వ తీరుపై ధర్మవరం ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం



రాప్తాడు, మేజర్ న్యూస్ : దగా డీఎస్సీల పేరుతో రాష్ట్రంలో నిరుద్యోగుల్ని మరోసారి దగా చేయాలని సీఎం జగన్ చూస్తున్నారని.. ఆయన చర్యలను వారు నమ్మే పరిస్థితి లేదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముం దు ప్రతి ఏటా మెగా డీఎస్సీ విడుదల చేస్తామని చెప్పిన జగన్.. ఈ నాలుగేళ్లు నిరుద్యోగుల్ని మోసం చేశారని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని.. డీఎస్సీ పేరుతో మరో మోసానికి తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 21వేల టీచర్ పోస్టులు ఖాళీలు ఉంటే కేవలం 6,100తో మమ అనిపిస్తున్నారని. ఇది నిరుద్యో గులు, ప్రజలను మోసం చేయడం కాదా? అంటూ ప్రశ్నిం చారు. 2019 ఎన్నికల సమయంలో ప్రతి ఏటా మెగా డీఎస్సీ జాబ్ క్యాలెం డర్ విడుదల చేస్తానని మాట ఇచ్చిన జగన్ రెడ్డి పూర్తిగా మడమ తిప్పారన్నారు. ఎన్నికల ముందు 23వేల ఖాళీలు పూర్తి చేయడానికి మెగా డీఎస్సీ విడుదల చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఈ పాలనలో ఉద్యోగాలు, పెట్టుబడులు కనిపించవు కానీ గంజాయి మాత్రం ఎక్కడ చూసినా దొరుకుతోందన్నారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండటం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శ నం అని విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం జగన్ కాఖీలను ప్రైవేటు ఫ్యాక్షన్ సైన్యంగా వాడటంతో వారికీ నేరాలు అలవాటైపో యాన్నారు. నిరుద్యోగుల్ని మోసం చేస్తూ.. రాష్ట్రాన్ని గంజాయిప్రదేశ్ గా మార్చిన జగన్ కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

## బీసీలను మోసం చేస్తున్న తోపుదుర్తి కుటుంబం



**- వారిపై అక్రమ కేసులు, దాడులు పెట్టి.. హింసించారు**
**- ఆత్మకూరు, రాప్తాడు జయహొ బీసీ సభల్లో పరిటాల సునీత**
**- రెండు మండలాల్లో సభలకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలు**

రాప్తాడు, మేజర్ న్యూస్ : బీసీలను అడుగడుగునా మోసం చేస్తూ.. వారిపై దాడులు చేస్తున్న కుటుంబం.. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కుటుంబం అని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. నియోజకవర్గంలో ఆత్మకూరు, రాప్తాడు మండల కేంద్రాల్లో జయహొ బీసీ సభలు అట్టహాసంగా సాగాయి. పార్లమెంట్ అధ్యక్షుడు రంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలకు వందలాదిగా పార్టీ నాయకులు తరలివచ్చారు. ముందుగా ఉదయం ఆత్మకూరు మండల కేంద్రంలో మాజీ మంత్రి పరిటాల సునీతతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం రాప్తాడులో కూడా భారీ స్థాయిలో పార్టీ శ్రేణులు, నాయకులు భారీ ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు.

**సొంత మండలంలో కూడా బీసీలకు న్యాయం చేయలేదు**

రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సొంత మండలంలో కూడా బీసీలకు న్యాయం చేయలేదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరులో జయహొ బీసీ సభలో ఆమె మాట్లాడుతూ బీసీల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. ఆ రోజు ఎన్టీఆర్.. ఈ రోజు చంద్రబాబు బీసీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని సునీత అన్నారు. కానీ జగన్ ప్రభుత్వం వచ్చాక.. రాష్ట్రంలో ఏ ఒక్క బీసీకు కూడా న్యాయం జరగలేదన్నారు. పైగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కనీసం వారు కూర్చునేందుకు కుర్చీలుకూడా ఇవ్వలేదన్నారు. మరోవైపు ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక రాప్తాడు నియోజకవర్గంలో బీసీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అనేక మందిపై దాడులు, కేసులు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తోపుదుర్తి సహకార డైరీ పేరుతో ఒక్కో మహిళ నుంచి 10వేలు ప్రకారం 10కోట్లు వసూళ్లు చేశారన్నారు. మరోవైపు మీ హయాంలో ఎంత మంది బీసీలకు ఇళ్లు కట్టించారో చెప్పాలన్నారు. ఎన్నికలకు ఇక ఎంతో సమయం లేదని.. వచ్చేది తెలుగుదేశం పార్టీనేనని.. ప్రతి ఒక్క బీసీకి మళ్లీ పూర్వ వైభవం వస్తుందని సునీత అన్నారు...

**ఇచ్చిన ప్రతిహామీ తప్పిన వ్యక్తి రాప్తాడు ఎమ్మెల్యే**

ఈ ఐదేళ్లలో ఇచ్చిన ఏ హామీని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి నెరవేర్చలేదని పరిటాల సునీత అన్నారు. రాప్తాడు జయహొ బీసీ సభలో ఆమె మాట్లాడుతూ ఆ రోజు పరిటాల రవీంద్ర ఎంతో మంది బీసీలకు అండగా నిలబడ్డారన్నారు. చాలా మంది నాయకుల్ని జడ్పీ ఛైర్మన్లుగాను, జడ్పీటీసీలు, ఎంపీటీసీలుగా చేశారన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా పరిటాల రవి ఉన్నారనే ధైర్యం ఉండేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి బీసీల పై దాడులు చేయడం, బెదిరించి ఆస్తులు, పొలాలు లాక్కోవడం వంటివి చేశారన్నారు. ఈ సందర్భంగా కనగానపల్లిలో ఒక బీసీ బోయ కులానికి చెందిన వ్యక్తిని అవమానించిన సంఘటనను సునీత ప్రస్తావించారు. పేరూరు ప్రాజెక్ట్ కు నీరందించేందుకు పుట్టకనుమ, సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ల కోసం తాము 804కోట్లు మంజూరు చేస్తే.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పుట్టకనుమ క్యాన్సిల్ చేసి, కొత్తగా ముట్టాల, తోపుదుర్తి, దేవరకొండ రిజర్వాయర్లు అంటూ కొత్త ప్రతిపాదన చేశారన్నారు. ఒక ఎకరా కూడా భూసేకరణ జరగలేదని.. ఎక్కడి పనులు అక్కడే ఉండిపోయాయన్నారు. 804 కోట్లు నేనే తెచ్చానని ప్రకాష్ రెడ్డి ప్రగల్భాలు పలకడమే తప్ప చేసిందేమి లేదన్నారు. జాకీ పరిశ్రమ యాజమాన్యాన్ని 15కోట్లు డిమాండ్ చేసి 10వేల మంది మహిళలకు అన్యాయం చేశారని.. అందులో బీసీలే అత్యధిక మంది ఉన్నారన్నారు. ఈ ప్రభుత్వంలో నష్టపోయిన బీసీ ఉండడని.. అందుకే ఎన్నికల కోసం వారు కూడా ఎదురు చూస్తున్నారని అన్నారు. బీసీలు తలుచుకుంటే ఏం చేస్తారన్నది 2024ఎన్నికల్లో వైసీపీకి తెలిసి వస్తుందని సునీత అన్నారు.

# మిమ్మల్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం

- మార్పు టిడిపితోనే మొదలు.. కదిరిలో టిడిపి గెలవబోతోంది
- కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్
- పవన్‌కుమార్‌రెడ్డి, హిదయతుల్లా ఆధ్వర్యంలో వంద హమాలీ కుటుంబాలు టిడిపిలోకి చేరిక



కదిరి, మేజర్‌న్యూస్ : మీరు ఏ ఆశయంతో తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారో ఆశయాన్ని రెట్టింపుగా మీకు అండగా ఉంటూ..మిమ్మల్ని గుండెల్లో పెట్టుకొని చూసుకొంటామని హమాలీ యూనియన్ కుటుంబాల వారికి కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ భరోసా కల్పించారు. శనివారం పట్టణంలోని జీవిమాను కూడలి నందు టిడిపి నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, హిదయతుల్లా ఆధ్వర్యంలో జీవిమాను కూడలి హమాలీ యూనియన్‌కు చెందిన 100 కుటుంబాలు కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ హమాలీ యూనియన్ సభ్యులు పెద్ద మనుసుతో తెదేపాను బలపరాచాలని కోరుకోవడం అభినందనీయమని, వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో టిడిపి గెలుస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు అవుతారని, అలాగే కదిరిలో మనం గెలవబోతున్నామని తెలిపారు. ఎవరైతే ఎగతాళి చేశారో వారికి 2024 ఎన్నికల్లో గెలుపుతోనే సమాధానం చెబుతామన్నారు. తన 20 సంవత్సరాల రాజకీయ ప్రయాణంలో గౌరవంగా బ్రతకడం అనేది విజయానికి తార్కాణం అని, తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. 2003 డిసెంబర్‌లో తాను తెలుగుదేశం పార్టీలో చేరారని, ఆ సమయంలో జీవిమాను సర్కిల్ నందు ఫ్రూట్ మర్చంట్స్ వారు సమావేశంలో పెట్టి చిన్నవారైనా ఎంతో పెద్ద మనుసుతో ఆదరించారని, మళ్లీ 20 సంవత్సరాల తర్వాత హమాలీ యూనియన్ సభ్యులు ఇలాంటి చిన్న కార్యక్రమైనా పెద్దమనసుతో కార్యక్రమం నిర్వహించారని, తనకెంతో సంతోషంగా ఉందన్నారు. తెదేపా డీఎన్‌ఏలోనే కార్మికులు, కర్షకులు ఉన్నారన్నారు. ముసుగు వీరుడు, ముసుగు తొలగించినవారు, ప్రత్యర్థులకు చెబుతున్నాం..మీరెన్ని కుతంత్రాలు పనిచేయవని ఎందుకంటే మీ ఆలోచనలు చిన్నవని, మీరేమి చేయలేరన్నారు. అలాగే పవన్‌కుమార్‌రెడ్డి సైతం ఓ మంచి నాయకుడు అవుతాడని తెలిపారు. కార్యక్రమంలో పార్టీలోకి చేరిన హమాలీ యూనియన్ నాయకులకు కందికుంట వెంకటప్రసాద్ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో జీవిమాను సర్కిల్ హమాలీ యూనియన్ అధ్యక్షులు ప్లేఉడ్ హిదాయత్, కౌన్సిలర్లు హమబూబ్‌బాషా,అల్పా ముస్తఫా, పట్టణాధ్యక్షుడు డైమ ఒడ్ ఇర్ఫాన్, షేక్ బాబ్‌జాన్, బంగారు క్రిష్ణమూర్తి, నాయకులు పాల్గొన్నారు.

### కందికుంట సమక్షంలో తెదేపాలోకి చేరిక

పట్టణంలోని 6వార్డు అమీన్‌నగర్‌కు చెందిన గూనివాండ్ల చైతన్య ఆధ్వర్యంలో కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో తెదేపాలోకి చేరారు. పార్టీలోకి చేరిన సురేంద్ర, రవినాయక్, నీలాబాయి, కుళ్లాయమ్మ, ఆంజి, నారాయణప్ప, సూరి, గంగరాజు, గంగులప్ప, మధు, ఇతరులకు పార్టీ కడువాలు వేసి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో తెదేపా నాయకులు బండ్ల నాయుడు, చెన్నకేశవులు, పక్కీరప్ప, శ్రీనివాసులు, పంచి రమణ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## తక్కువ తూకాలు ఇస్తే కఠిన చర్యలు

### – జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి టౌన్.మేజర్ న్యూస్: దారిద్ర రేఖకు దిగువున కల పేదలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర వస్తువులలో తక్కువ తూకాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ డీలర్లను హెచ్చరించారు. శనివారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి లో చౌక ధాన్యపు దుకాణాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు అందించడంలో డీలర్లు అవకతవకలకు పాల్పడకుండా పంపిణీ చేయాలని, తూకాలలో లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర వస్తువులను బ్లాక్ మార్కెట్ కు తరలించే వారిపై దృష్టి సారించాలని అధికారులను చౌక దుకాణాలలో సరుకులను విక్రయించే సమయాన్ని బోర్డులలో వెల్లడించాలని, ధరల పట్టికను సైతం అందులో నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణారెడ్డి ఉన్నారు.

## బాధితులకు సెల్ ఫోన్లు ముట్టజెప్పడంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన అనంత పోలీస్

- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శనివారం రూ. 56 లక్షల విలువ చేసే 305 సెల్ ఫోన్లు అందజేత..
- వీటిల్లో మిస్ అయినవి 271 కాగా... చోరీకి గురైనవి 34 మొబైల్ ఫోన్లు ఉన్నాయి..





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రజల మొబైల్ ఫోన్లు చోరీకు గురై అవి ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో జిల్లా పోలీసులు రాజిపడలేదు. శనివారం అందజేసిన మొబైల్ ఫోన్లు ఆంధ్రప్రదేశ్ లోని 8 జిల్లాలతో పాటు కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలకు వెళ్లినా వదలకుండా రికవరీ చేయించిన జిల్లా ఎస్పీ కే కే ఎన్ అన్బురాజన్. సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయొద్దని ఎస్పీ సూచన చేశారు. అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు ఉంటేనే కొనండి అని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రదేశాలలో మోసపు మాటలతో నమ్మబలికే వారి పట్ల ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అపరిచితులతో ఫోన్ కొనడం వల్ల ఇటు సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు... అటు కొన్న వ్యక్తి కూడా నష్టపోతాడని గుర్తించి దూరంగా ఉండాలి అని తెలిపారు. మొబైల్ ఫోన్లు తస్కరించే వారిపై ప్రత్యేక నిఘా వేసిన జిల్లా పోలీస్ ... చాట్ బాట్ సేవల ద్వారా బాధితులకు న్యాయం చేస్తున్న అనంత పోలీసులు. ఫోన్ చోరీకి గురైనా మిస్ అయినా చాట్ బాట్ లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సీ ఈ ఐ ఆర్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. సీఈఐఆర్ లో ఎలా నమోదు చేసుకోవచ్చో చాట్ బాట్ లో సూచనలు కూడా చేశాం. వెంటనే సిమ్, నంబర్లను బ్లాక్ చేస్తారు. దీనివల్ల సదరు మొబైల్ నంబర్ , మొబైల్ ఫోన్ లో ఉన్న విలువైన సమాచారం దుర్వినియోగం కాకుండా ఉండే వీలుంటుంది. జిల్లా పోలీస్ సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్ మరియు సిబ్బందిని అభినందించడమే కాకుండా సెల్ ఫోన్ల రికవరీలో మంచి కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేస జిల్లా ఎస్పీ. బిల్లు లేకుండా సెల్ ఫోన్ అమ్ముతామంటు నమ్మబలికే వ్యక్తులు , సెల్ ఫోన్ దుకాణాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రాంతాలలో అనుమానాస్పదంగా సంచరించే వారిపై సమీపంలోని పోలీసు స్టేషన్ కు లేదా జిల్లా ఎస్పీ మొబైల్ ఫోన్ 9440796800 కు సమాచారం చేరవేయాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4వ తేదీన జరుపుకొనుచున్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలలో క్యాన్సర్ గురించి లిఅవగాహన కల్పించడం. ఈ సంవత్సరం థీమ్ లిక్లోజ్ ద కేర్ గ్యాప్ క్యాన్సర్ బారిన పడిన లిమరణాలులి గుండె జబ్బుల తర్వాత లిరెండో స్థానంలోలి ఉంది. అందువల్ల క్యాన్సర్ గల కారణాలు, ముందు జాగ్రత్త చర్యలు, నిర్ధారణ పరీక్షలు, చికిత్సలు తెలుసుకోవడం ఎంతైనా అవసరం. ఎక్కువ క్యాన్సర్స్ పొగాకు, ధూమపానం వల్ల నోటి క్యాన్సర్లు, ఊపిరితిత్తుల క్యాన్సర్. ఆల్కహాల్ వల్ల కడుపు క్యాన్సర్, లివర్ క్యాన్సర్స్ మొదలుకొని వచ్చే అవకాశం ఎక్కువ. అందువల్ల ప్రజల్లో వీటి గురించి విస్తృతంగా చర్చించడం మరియు మాన్పించడం లేదా సైకలాజికల్ కౌన్సిలింగ్ చేయడం. స్త్రీలలో ఎక్కువగా వచ్చే రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ ముందుగానే కనుక్కోవడం. దీనికి మామోగ్రామ్, ప్యాప్ స్మియర్ వంటి స్క్రీనింగ్ టెస్ట్ లు చేపించుకోవడం. క్యాన్సర్ గురించి విస్తృతంగా వివిధ ఎన్జీవోస్, పొలిటికల్ లీడర్స్ తో చర్చించడం. అనంతపురం జిజిహెచ్ క్యాన్సర్ యూనిట్ లో క్యాన్సర్ చికిత్సలు విస్తృతంగా జరుగుతున్నవి. ఇక్కడ 2023 సంవత్సరముగాను 6,108 మంది పేషంట్లకు వైద్య సేవలు అందించడం జరిగింది. 1624 మందికి కీమోతెరపి సేవలు అందించడం జరిగింది. లికాంప్రహెన్సివ్ క్యాన్సర్ కేర్‌లి కింద గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. ఇందులో భాగంగా కొత్త లిలీనియర్ ఆక్సిలరేటర్ మిషిన్స్, రేడియేషన్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీలి ఒకే చోట స్థాపించుటకు గవర్నమెంట్ ప్రతిపాదనలు ఉన్నవి. ఇవి అందుబాటులో వస్తే జిల్లా ప్రజలకు విస్తృతంగా క్యాన్సర్ సేవలు అందించవచ్చును.

## మాజీ ఉప ప్రధాని ఎల్.కే.అద్వానికి భారతరత్న అవార్డుకు ఎంపిక చేయడంపై హర్షం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : అయోధ్య రామ మందిర నిర్మాణం, బాల రాముల విగ్రహ ప్రతిష్ట ద్వారా దేశంలో ని హిందువులందరూ ఆనంద డోలికలలో వివరిస్తున్న ప్రస్తుత సమయంలో రామ మందిర నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించి రథయాత్ర చేపట్టిన పద్మ విభూషణ, మాజీ ఉప ప్రధాని లాల్ కిషన్ అద్వానీకి కేంద్ర ప్రభుత్వం దేశ అత్యు న్నత పురస్కారమైన భారత రత్న ప్రకటిం చడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర కిసాన్ మోర్చా కో కన్వీనర్ సోమల ప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు. రాజనీతి దురంధరుడుగా తాను, నమ్మిన సిద్ధాం తాల కోసం అహర్నిశలు కృషిచేసిన, సీనియర్ పార్లమెం టేరియన్, మాజీ దేశ ఉప ప్రధాని, బిజెపి పార్టీ వ్యవస్థాపక సభ్యులు, పద్మ విభూషణ్ ఎల్కే అద్వానీ లౌకిక వాదం పేరిట హిందువులకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించ డానికి అనేక పోరా టాలు చేశారన్నారు. ప్రపంచవ్యాప్తంగా గల హిందువుల ఆకాంక్ష నెరవేర్చడానికి సోమ నాథ దేవాలయం నుండి అయోధ్య వరకు రామాలయ నిర్మాణం కోసం చేపట్టిన రథయాత్ర హిందువుల ఆశలకు ఊపిరి ఊదిందని అన్నారు. ఉప ప్రధానిగా దేశ సమ గ్రత, సార్వభౌమత్వ పరిరక్షణకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు.

# రూపాయి సీఎంకు కాస్ట్లీ సలహాదారులా?

**-వైసిపి ప్రభుత్వంకు ఇంతమంది సలహాదారుల అవసరమా?**
**- సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణ కేంద్రంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం సలహాదారుల రూపంలో తన వారికీ దాదాపు రూ.680కోట్ల ప్రజాధనం ఒక్క సజ్జల రామకృష్ణ రెడ్డికే రూ.140 కోట్లకు పైగా ప్రజాధనం అప్పగిస్తే, ప్రజలకు, ప్రజాధనానికి బాధ్యతగా ఉండాల్సిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, ప్రభుత్వం సలహాదారుల రూపంలో తన వారికీ ప్రజాధనం కోట్లలో ఇవ్వడం ఆర్థిక ఆరాచకానికి పరాకాష్ట అన్నారు. వైసీపీ ప్రభుత్వంకు ఇంతమంది సలహాదారులు అవసరమా ఇష్టానుసారంగా సీఎం జగన్ సలహాదారులను నియమించారు. సలహాదారులకు వందల కోట్లు ఖర్చు పెట్టారు. స్పెషల్ కేటగిరి కింద నియమించి క్యాబినెట్ హోదా ఎలా కల్పిస్తారు అని ప్రశ్నించారు. జీవోలను రహస్యంగా ఉంచడంలో ఆంతర్యం ఏంటని, ప్రజలు, మేధావులు అందరు కుల, మత, ప్రాంతానికి అతీతంగా ఆలోచన చేసి రాష్ట్ర భవిష్యత్తు ను కాపాడుకోవడానికి ముందుకు రావాలని సవితమ్మ పిలుపు ఇచ్చారు. ముఖ్యంగా యువత భవిష్యత్తు నిర్వీర్యం అయిపోయిందని, యువత, మహిళలు ముందుకు వచ్చి ఈ ఆరాచక ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహకార్యదర్శి సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవ నాయుడు, మాజీ జడ్పిటిసి వెంకటరమణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు డివి ఆంజనేయులు, గుట్టురు మాజీ సర్పంచ్ సూర్య నారాయణ, అడదా కులపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, క్రిష్టప్ప, కొండారెడ్డి, చిన్న పోతన్న, అంజి నప్ప, గుట్టురు శ్రీనివాసులు, వీరచిన్న ఓబులేష్ పాల్గొన్నారు.

# లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికే మహిళ వైద్యుల దినోత్సవం

**- డా.పావని**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ఈ మహిళా వైద్యుల దినోత్సవం జరుపుకుంటారని స్పందన హాస్పిటల్ డాక్టర్ పావని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా వైద్యుల దినోత్సవం సందర్భంగా పలు విషయాలను వారు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ ఎలిజిబిత్ బ్లాక్ వెల్ యునైటెడ్ స్టేట్స్ లో వైద్య పట్టా పొందిన మొదటి మహిళ ఆవిడ పుట్టినరోజును ఫిబ్రవరి మూడవ తేదీన జాతీయ మహిళా వైద్య దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. వైద్య రంగంలో మహిళలు ఇప్పటికే ఎన్నో విజయాలను సాధించడం జరిగిందని, మహిళలు అన్ని రంగములలో నాడు ముందంజలో ఉన్నారని తెలిపారు. మహిళా వైద్యుల దృఢత్వం, అంకితభావంతో విజయాలను జరుపుకోవడానికి ఈరోజు ఒక మంచి అవకాశం అని తెలిపారు. వైద్య వృత్తిలో లింగ సమానత్వం కోసం కొనసాగుతున్న సవాళ్లు, అవకాశాల గురించి అవగాహన పెంచుకోవడానికి ఇది ఒక చక్కటి అవకాశం అయినా శుభప్రదమైన రోజు అని తెలిపారు. దేశ, విదేశాలలో మహిళ వైద్యులు వైద్య వృత్తిలో ఎన్నో విజయాలను సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో అవార్డులు పొందడం జరిగిందన్నారు. వారందరికీ నాడు మహిళా వైద్య ఉద్యోగులు అబి నందన శుభాకాంక్షలు తెలియజేయడం కూడా జరిగిందని తెలిపారు. తల్లిదండ్రులకు తోడుగా, తన కుటుంబములో ఒక మార్గదర్శిగా, కుటుంబములోని పిల్లలకు ఒక గురువుగా, సమాజంలో మంచి గుర్తింపు వైద్య వృత్తిలో పొందడం జరుగుతోందని తెలిపారు.

## ఎముకల పట్ల
# జాగ్రత్తలు అవసరం

**- డాక్టర్ పెంచల ప్రదీప్ బట్ట**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఎముక పట్ల ప్రజలు మంచి జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అనంతపురం కిమ్స్ సవేరా హాస్పిటల్-ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ పెంచల ప్రదీప్ బట్ట తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కోటా స్కూల్ వెనుక బ్రాహ్మణ వీధిలో గల షిఫా హాస్పిటల్ లో డాక్టర్ తాహీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఉచిత ఆర్తో (ఎముకల) వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన రావడం పట్ల డాక్టర్ పెంచల ప్రదీప్ బట్ట, డాక్టర్ తాహిర్ అహ్మద్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ శిబిరానికి 70 మంది రోగులు పాల్గొనడం జరిగిందని, వీరికి గల వివిధ రకాల ఎముకల సమస్యలపై వైద్య చికిత్సలను అందించి సలహాలు, సూచనలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఇటువంటి ఉచిత ఆర్తో వైద్య శిబిరం నిర్వహించుట పట్ల రోగులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ శిబిరంలో కీళ్లు అరిగి పోవుట, ఎముకలు వంకర పోవుట, కండరాలు పట్టుకోవడం, కీళ్లవాతం, రుమటాలజీ సమస్యలు, కండరాల నరాల బలహీనత, తిమ్మరిలు, కాళ్లు మంటలు, మోకాలు, తుంటి మార్పిడి తదితర వాటికి మంచి చికిత్సలు కూడా అందించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పిఆర్పి అండ్ మోకాళ్ళ నొప్పులకు ప్లాస్మా ఇంజక్షన్ కూడా అందించడం జరిగిందన్నారు. ముమ్ముందు షిఫా హాస్పిటల్ ఆధ్వర్యంలో మరిన్ని వైద్య శిబిరాలను నిర్వహిస్తామని డాక్టర్ సాహిర్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సవేరా హాస్పిటల్ మేనేజర్ షేక్షావలి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# బయటపడ్డ అసమ్మతి..

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాలకూరు గ్రామంలో సర్పంచ్ లలితమ్మ లక్ష్మీ నరసప్ప ఆధ్వర్యంలో మంత్రి ఉషశ్రీ చరణ్ పర్యటన విజయవంతంగా చేపట్టారు. అయితే పెనుకొండ ఎమ్మెల్యే శంకర్నారాయణ అసమ్మతి నేత అశ్వత్తమ్మ ఇంటికి మంత్రి ఉషశ్రీ చరణ్ వెళ్లడంతో లక్ష్మి నర్సప్ప వర్గీయులు ఆగ్రహంతో ఊగిపోయారు. మంత్రి వెంట వెళ్లకూడదని లక్ష్మి నరసప్పను బంధించారు. అదే పంచాయతీలోని గుడ్డం నాగేపల్లిలో మంత్రి పర్యటన ఉండగా పంచాయతీలోని నాయకులు, కార్యకర్తలు రాకపోవడంతో మంత్రి మరో గ్రామానికి పర్యటనకు వెళ్లడం జరిగింది.

# చెట్లను పెంచుదాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

**- ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పిలుపు**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** అందరం కలిసికట్టుగా మొక్కల్ని పెంచుకొని మన ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుందామని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు జంబు గుపల గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. కుందుర్పి ఋషి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జంబు గుంపుల్లో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ క్యాంప్ మూడవరోజు విద్యార్థులు గ్రామప్రజలను కలిసి మానవ మనుగడ ఆరోగ్యంగా జరగాలంటే మొక్కలు చాలా అవసరమని, ప్రతివ్యక్తి తమ ఇంటి ముందు రెండు మొక్కలు నాటుకోవాలని విద్యార్థులు పిలుపునిచ్చారు. పలుచోట్ల మొక్కలను కూడా నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అరుణ, సిబ్బంది నరేష్, నగేష్, మల్లికార్జున కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ హాస్టల్లో మోడీ మాట -హాస్టల్ బాట



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శాంతకుమార్ ఆధ్వర్యంలో మోడీ మాట -హాస్టల్ బాట కార్యక్రమాన్ని శనివారం నగరంలోని ఆదిమూర్తి నగర్ లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్లో నిర్వహించారు. ముఖ్యఅతిధిగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బిట్రశివన్నా నారాయణ , ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో వసతులు, భోజనం నాణ్యతగా అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం విద్య బలోపేతానికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. దేశ అభివృద్ధి, విద్య పై మోడీ ప్రవేశ పెట్టిన పథకాలు గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయ కులు సాకే శివశం కర్, ప్రభుకుమార్, ప్రసాద్, మాలో భూలు జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భజన బృందాల జానపద గురువులకు సన్మానం



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో లక్ష్మీనారాయణ స్వామి నూతన రాతి దేవాలయ నిర్మాణం నందు అనంతపురం సత్యసాయి కర్నూలు జిల్లా భజన జానపదబృందాల గురువులకు మరియు అధ్యక్షులకి ఆత్మీయత పురస్కార సమ్మేళన సమావేశంలో ఆలయ వ్యవస్థాపకులు అనంతపురం జిల్లా శ్రీలక్ష్మీనారాయణ స్వామి భజన జానపద బృందాల జిల్లా అధ్యక్షులు తలారి పరశురాముడు సన్మానం చేయడం జరిగినది. అనంతరం పరశురాముడు మాట్లాడుతూ అనంతపురం సత్యసాయి జిల్లాలతో పాటు కర్నూలు జిల్లాల నుంచి వచ్చిన భజన బృందాలు జానపద గురువులకు సన్మానం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను ఎందుకంటే వారు ప్రతినిత్యము దైవ సేవలో ఉంటూ ప్రతి దేవాలయాల్లో భజనలు చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు అలాగే ప్రతి పుణ్యక్షేత్రాలైన దేవాలయాల నందు 365 రోజులు హరిరామనామ సంకీర్తనలు జరిగేలా చూస్తామన్నారు. ఆలయ కమిటీ గౌరవ సభ్యులు రిటైర్డ్ తహశీల్దార్ వెంకటాచలపతి మాట్లాడుతూ ఎన్నో విశిష్టతలతో నిర్మిస్తున్న ఆలయం కమిటీ తరపున భక్తులందరికీ స్వాగతం స్వామికి అపురూపమైన ఆలయాన్ని నిర్మించి తమ భక్తిని చాటుకుంటున్న ఆలయాన్ని నిర్మిస్తున్న తలారి శకుంతల పరశురాముడు పుణ్య దంపతులు నూతన రాతి దేవాలయ నిర్మించడం జరిగినది. అందులో భాగంగా 19.2.24 జరుగు లక్ష్మీనారాయణ స్వామి గ్రామ (నగర) ఉత్సవం సందర్భంగా మూలవిరాట్ విగ్రహాలను గుంటకల్ బీరప్ప గుడి నుండి 9గం.లకు ప్రారంభమై కసాపురం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం వరకు మహా విజయ యాత్రను జయప్రదం చేయాలని ప్రతి ఒక్క భజన బృందం జానపద గురువులు సభ్యులతో పాటు కుటుంబ సభ్యులందరూ అన్ని కుల సంఘాల ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో పాటు ప్రజలు భక్తాలందరూ వేలాది మంది రావాలని కోరుతూ అలాగే 22.2.24 గురువారం జరుగు లక్ష్మీనారాయణ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కనుల పండుగగా వైభవపేతంగా చిన్న జీయర్ స్వామీజీ మంగళ శాసనముతో జరుగు మహోత్సవ కార్యక్రమానికి ప్రజలు భక్తాదులు కుటుంబ సభ్యులతో అందరూ పాల్గొని అమ్మవారి స్వామి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుచున్నాము 5 రోజులు పాటు జరుగు ఈ పూజా కార్యక్రమంలో సేవకు రావాలనుకునే భక్తులు సహాయ సహకారాలు ధన ధాన్య వస్తువు రూపేనా అందించాలనుకున్న భక్తులకు ఆలయ కాంట్రాక్ట్ నెంబర్ ఫోన్ పే నెంబర్ 7995235239. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా సత్యసాయి జిల్లా కర్నూలు జిల్లా భజన బృందాల జానపద గురువులు, భక్తాదులు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన ఆశ్రమం సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# గెలుపే లక్ష్యంగా పని చేయండి..

**– జనసేన జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే శ్వాసగా పనిచేసి జనసేన జెండా ఎగుర వేద్దామని అనంతపురము అర్బన్ ఇంచార్జ్, జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ పిలుపునిచ్చారు. శనివారము రాంనగర్ కార్యాలయం లో నారాయణపురం, రాజీవ్ కాలనీ పంచాయతీ నాయకులతో సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో పని చేయాలని సూచించారు. చిత్తశుద్ధి అకుంఠిత దీక్ష నిబద్ధత కలిగిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన గెలిస్తే ప్రజలకు జరిగే మేలును వివరించాలన్నారు. మీకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటానని.. గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టి సి వరుణ్ ఉద్బోధించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, రాపా ధనుంజయ్, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర కార్యదర్శులు లాల్ స్వామి, వల్లంశెట్టి వెంకటరమణ, వీరమహిళ అనసూయ, నాయకులు చిరు, బళ్లారి అనిల్, నాగరాజు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రూ.10 వేలు విరాళం

నార్పల మండలం గుగుడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం కమిటీ సభ్యులు జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ను సంప్రదించగా శనివారం ఆయన రూ.10 వేలు విరాళం అందించారు. వరుణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిత్య స్ఫూర్తి పదాత అన్నారు. ఆయన విగ్రహ ఏర్పాటులో తనను భాగస్వామి చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, సింగనమల సమన్వయకర్త సాకే మురళీకృష్ణ, నార్పల మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ, బుక్కరాయసముద్రం కన్వీనర్ వీరస్వామి,వి గ్రహ కమిటీ సభ్యులు దేవేంద్ర, సాయి, అయ్యప్ప, సన్నీ, కులయప్ప, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :రైతాంగ వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ శనివారం నగరంలోని టవర్ క్లాక్ వద్ద కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కాపీలను రైతు ,వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు దహనం చేశారు. సందర్భంగా ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం క్రిష్టమూర్తి కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఎం బాలరంగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రైతాంగానికి తీరని ద్రోహం చేసిందన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని స్వదేశీ విదేశీ కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టనుందన్నారు. తీవ్రంగా రైతాంగాన్ని మోసగించటమే నిరుద్యోగ సమస్య ఇంత తీవ్రంగా ఉన్న ఉపాధి ఉత్పత్తికి ఎలాంటి గణనీయమైన కేటాయింపులు లేవు ,ఉపాధిహామీ పథకానికి నిధులు తగ్గింపు ఎరువుల సబ్సిడి తగ్గింపు అన్యాయం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న పెద్ద ఎత్తున జరగబోయే గ్రామీణ బంద్ ను పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘ జిల్లా కమిటి సభ్యులు ముష్కిన్ ,ఎం పోతలయ్య, సోమర రాహుల్, బి చంద్రశేఖర్ ,శ్రీనివాసులు, లక్ష్మినారాయణ ,సుబ్బిరెడ్డి ,ఆదినారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ కాదు.. వైసీపీ దగా డిఎస్సి...



పుట్టపర్తి మేజర్ న్యూస్:జగన్ రెడ్డి సర్కారు విడుదల చేసింది మెగా డీఎస్సీ కాదని అది నిరుద్యోగులకు దగా చేసే డిఎస్సి అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మండిపడ్డారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 50,892 టీచర్ పోస్టులు ఖాళీలు ఉంటే 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను వంచించడమేనన్నారు.ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర లేపారని, నిరుద్యోగుల ను మరొకసారి వంచించి అధికారంలోకి రావడమే లక్ష్యంగా నోటిఫికేషన్ డ్రామాలాడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ఆంధ్ర రాష్ట్రంలో 50,892 టీచర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్తే జగన్ రెడ్డి ప్రభుత్వం 6,100 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకుంటుందని పల్లె రఘునాథ్ రెడ్డి దుయ్యబట్టారు. కల్తీ మద్యం అమ్మకాలతో మద్యాంధ్రప్రదేశ్ గా,గంజాయి అమ్మకాలతో గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన ఘనత జగన్ రెడ్డి దేనని,ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలో 1742 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని రఘునాథ్ రెడ్డి తెలిపారు. టీడీపీ పాలనలో ఏపీ పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉంటే వైసీపీ పాలనలో గంజాయి స్మగ్లింగ్ లో ప్రథమ స్థానంలో ఉందని, ఏపీకి ఈ దౌర్భాగ్య పరిస్థితి ఏంటని ఆయన ఆవేదన చెందారు.జగన్ రెడ్డి రాజకీయ ఉపన్యాసాల కోసం ఇంటర్మీడియట్ పరీక్ష వాయిదా వేయించడం సరి కాదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి విద్యార్థులకు జగన్ మామ కాదని విద్యార్థుల జీవితాలను నాశనం చేసే సైకో మామ అని ఆరోపించారు.జనాలను తరలించడానికి బస్సులు కావాలనే నెపంతో విద్యార్థుల పరీక్ష వాయిదా వేయించడం విద్యావ్యవస్థను సర్వ నాశనం చేయడమేనన్నారు. విద్యా వ్యవస్థతో జగన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని, సభ కోసం ఐదు లక్షల మంది విద్యార్థుల పరీక్ష వాయిదా వేయించడం సరి కాదన్నారు.

# మెగా డీఎస్సీ పేరుతో మరోసారి యువతకు మోసం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మెగా డీఎస్సీ పేరుతో వైసీపీ ప్రభుత్వం మరోసారి నిరుద్యోగ యువతను దగా చేస్తోందని జనసేన పార్టీ రాయలసీమ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత విమర్శించారు. శనివారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 20వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 9వ డివిజన్ భవాని నగర్ లో పర్యటించి మహిళలతో మమేకమై స్థానిక సమస్యలు గుర్తించారు. ఆమె మాట్లాడుతూ మేము ఏ ఇంటికి వెళ్లిన జగన్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతే మా కంట తారస పడుతున్నారని జగన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తానని మెగా డిఎస్సీ వదిలి 50వేళ టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి నిరుద్యోగ యువతకు నమ్మించి అందలం ఎక్కాడని తీరా చూస్తే అధికారంలోకి వచ్చి దాదాపు 5సంవత్సారాలు పూర్తి కావస్తున్నా ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా వదలకుండా మోసం చేశారని ఆరోపించారు.గడిచిన నాలుగు సంవత్సరాలు నోటిఫి స్టేషన్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. ఇప్పుడు కేవలం 6100 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తూ మెగా డీఎస్సీ అని కొత్తనాటకం ఆడుతున్నారన్నారు. ఇది మెగా డిఎస్సీ కాదు దగా డీఎస్సీ అని దానితో పాటు గత ప్రభుత్వాలు అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయగా ఈ ప్రభుత్వం తిరిగి మళ్లీ అప్రెంటిస్ విధానాన్ని తీసుకొస్తుందని ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. యువత తప్పకుండా జనసేన టీడీపీ పార్టీలకు అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి స్థానిక డివిజన్ నాయకులు సాయి, హర్షద్, వీర మహిళలు కళ్యాణి, సుమలత, శైలజ,గురులక్ష్మి, శశికళ,సానియా,గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

### రాహుల్ గాంధీని అవమానపరిచినందుకే

# రఘువీరా రాజకీయాల్లోకి రీ ఎంట్రి

**– జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్**



మడకశిర మేజర్ న్యూస్ : అలనాడు పార్లమెంట్ సభలోకాంగ్రెస్ పార్టీ కీలక నేత ఎంపీ రాహుల్ గాంధీని పార్లమెంట్ నుండి బహిష్కరించి, అవమానపరి చిన నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ రథసారథి, ప్రస్తుత సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి రాజకీయం లోకి రీఎంట్రి ఇచ్చారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ శాసనస భ్యుడు సుధాకర్ పేర్కొన్నా రు.శనివారం ఆయన పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతు శుక్రవారం మడకశిర ప్రాంతంలో పర్యటనకు వచ్చిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమనేత రఘువీరా పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తాను తీవ్రంగాఖండిస్తునన్నారు.పదవుల కోసం ఏనాడు రఘువీరారెడ్డి ఆశపడలేదని నొక్కివక్కాణించారు.అంతేకాకుండా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో ఉన్న సా సాన్నిత్యంతోను , రాజకీయ పరిణితి పొందిన మేధావి కావడంతోనే రాష్ట్రం తో పాటు మడకశిరలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రజలకు సేవలు అందించి పదవికే వన్నె తేవడం మూలానే పదవులు వరించాయని పేర్కొన్నారు. 2009లో టికెట్ ఇస్తామని ఆశ చూపడంతో రఘువీరా ఆ పార్టీలో ఉన్నట్లు మంత్రి పేర్కొనడాన్ని ఆయన తప్పుపట్టారు. టికెట్ల కోసం రఘువీరారెడ్డి ఏనాడు పాకలాడలేదని 1989 మాత్రమే టికెట్ కోసం ప్రయత్నించారని ఆయన పేర్కొన్నారు. మంత్రి పెద్దిరెడ్డి కుటుంబంలోనే ముగ్గురు పదవులు వెలగబెడుతు న్నారని ఆ సంస్కృతి రఘువీరాకు లేదన్నారు. పదవుల్లో వుండగ రఘువీర ప్రజాధనం దోచుకున్నారని మంత్రి పేర్కొనడాన్ని ఖండిస్తూ, అవినీతి ఆరోపణలు జరిగి వుంటే ఆనాడేసుప్రీంకోర్టు జడ్జితో అయినా సరే ఎంక్వయిరీ వేయించండి అంటు రఘువీరా అనాడే డిమాండ్ చేసిన మహోన్నతవ్యక్తి అని గుర్తు చేసారు.మడకశిర నియోజకవర్గం లో గతి తప్పిన రాజకీయాలను గాడిన పెట్టడానికే రఘువీరా రాజకీయంలోకివచ్చారని తెలిపారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గతంలో పల్లె బాట మడకశిర నుంచి ప్రారంభించారని,అదే బాటలో తనయురాలు షర్మిల 5వ తేదీ మడకశిర నుంచి పల్లెబాట ప్రారంభిస్తా రు అని పేర్కొన్నారు. షర్మిల పర్యటనను విజయవంతం చేయడంలో భాగంగా నియోజకవర్గంలోని నలుములల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అబిమానులు అధిఖసం ఖ్యలో తరలిరావాలని ఆయనపిలుపునిచ్చారు. సమావేశంలో మడకశిర గ్రామీణ కన్వీనర్ మంజునాథ్, టౌన్ కన్వీనర్ బాబు ప్రసాద్, సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షుడు మణురు భయప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోపై శిక్షణా కార్యక్రమం




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా మార్చి 3వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయ సమావేశ భవనంలో శనివారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా టీకాల ద్వారా నివారించగల వ్యాధుల మీద అవగాహన కల్పించారు. పల్స్ పోలియో వ్యాధి వ్యాప్తి మరియు వ్యాధి వ్యాపించిన తర్వాత వచ్చే లక్షణాల గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.యుగంధర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మూడు రోజుల పాటు జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి మొదలై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. సున్నా నుండి ఐదు సంవత్సరాల వయసున్న పిల్లలను గుర్తించి వారికి పల్స్ పోలియో రోజున టీకా రెండు చుక్కలు ఇవ్వాలని తెలిపారు. ఇందులో ముఖ్యంగా అర్హులైన చిన్నపిల్లల జాబితా అంగన్వాడి , ఆశ కార్యకర్త, ఏఎన్ఎంలు ముందుగానే సిద్ధం చేసుకుని ఉండాలని సూచించారు. మొదటి రోజున పల్స్ పోలియో చుక్కలు పొందని పిల్లలకు మిగిలిన రెండు రోజుల్లో నేరుగా వారి వద్దకే వెళ్లి పోలియో చుక్కలు అందించాలని తెలిపారు. పల్స్ పోలియో చుక్కలు వేసేముందు టీకా యొక్క స్థితిగతులను సూచించే వ్యాక్సిన్ వైల్ మానిటర్ గమనించి పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. పోలియో చుక్కలు పిల్లలకు నోట్లో వేసే సమయంలో సూర్యరశ్మి పిల్లలకు నేరుగా తాకకుండా నీడలోనే అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూక్లియర్ వైద్యాధికారి డా.గంగాధర్ రెడ్డి, డబ్ల్యూ హెచ్ ఓ ప్రతినిధి డా. మురారి పిహెచ్సి వైద్యాధికారులు మరియు జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ డివిఎస్ రాజు, సుబ్రహ్మణ్యం, హెచ్ఈ శ్యామ్యూల్, రమేష్ బాబు, వెంకట రెడ్డి పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు

## – మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలి : కేతిరెడ్డి సాయి ప్రతాపరెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి పట్టణ పరిధిలోని 29 వార్డ్ నందు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయి ప్రతాపరెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో పర్యటిస్తూ ప్రభుత్వం పథకాలు ప్రజలకు లబ్ధి పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక వైయస్సార్ ప్రభుత్వం అని తెలిపారు. ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించాలని ప్రజల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాడికిలో పర్యటించిన కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

పట్టణ పరిధిలోని 5,6వ వార్డులో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి శనివారం పర్యటించారు. వార్డులో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తల దు ష్టికి తీసుకురావాలని సమస్య దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి అందుతున్న సంక్షేమ



పథకాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గడపకి సంక్షేమ పథకాలు అందాలని జగనన్న ఆశయం అన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లోఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరోసారి వైయస్.జగన్మోహన్ రెడ్డినిముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయికి ఎన్నికైన బుక్కపట్నం సచివాలయం కబడ్డీ జట్టు

### – కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా ట్రోఫీ అందుకున్న క్రీడాకారులు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపె ట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సత్య సాయి జిల్లా బుక్కప ట్నం సచివాలయం పరిధిలోని కబడ్డీ జట్టుకు రాష్ట్రస్థాయిలో ఎన్నిక కావడం సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా జిల్లా స్థాయి కబడ్డీ ట్రోఫీని అందుకున్నారు వీరు రాష్ట్రస్థాయిలో జరుగు కబడ్డి టోర్నీలో పాల్గొంటారని కోచ్ శివ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ ఆడుదాం ఆంధ్ర సంబంధించిన అధికారులు బుక్కపట్నం మేజర్ సర్పంచ్ నాగలక్ష్మిరాజు పిడి నాగరాజు కబ్బడి క్రీడాకారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు

## అసత్య ప్రచారాలు చెయ్యొద్దు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలో కణేకల్లు క్రాస్ లో ఉన్న ఏపి డా. బిఆర్. అంబేద్కర్ గురుకలంలో వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు చేయకూడదని ప్రిన్సిపాల్ వెంకట నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల తమ పాఠశాలకు సంబంధించి కొందరు అసత్య ప్రచారాలు చేశా రని, వాటిని తాను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కళాశాల హాస్టల్ విద్యార్థులకు పాలు సక్రమంగా వస్తున్నాయని, గత నెల జనవరి 30న కొన్ని పాలు పాకెట్ల కాల పరిమితి ముగియడంతో వాటిపై అనుమానం వచ్చి వాటిని వాడకుండా ప్రక్కన పెట్టామన్నారు. తనకు కాంట్రాక్టర్తో ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. విద్యార్థులకు అందజేయాల్సిన గుడ్లు, ఇతరత్రా సరుకుల విషయంలో నాణ్యత లేకపోతే తాను తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటున్నానని. విద్యార్థుల విద్య, ఆరోగ్య విషయాలపై తాను ప్రత్యేక శ్రద్ధ వహించి అహర్నిషలు కృషి చేస్తున్నానని ప్రిన్సిపాల్ తెలిపారు.

## నూతన రూరల్ సిఐని సత్కరించిన వైకాపా నాయకులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ నూతన రూరల్ సీఐగా పదవీ బాధ్యతలు స్వీకరిం చిన కృష్ణంరాజు నాయక్ ను శనివారం జెడ్పిటిసి తిరుమల సేవే నాయక్, వైకాపా మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి, గ్రామ సచివాలయాల కార్య దర్శి భాస్కర్, రామి రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణంరాజు నాయక్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతి భద్ర తల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల అరికట్టడానికి, ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలు సహకరిం చాలని కోరారు.

## లేపాక్షి మండలం బీజేవైఎం కమిటీ ఏర్పాటు



హిందూపురం మేజర్ న్యూస్ : లేపాక్షి మండల భారతీయ జనత యువ మోర్చ మండల కమిటీని లేపాక్షి బీజేపీ అధ్యక్షుడు నరసింహా మూర్తి అధ్యక్షతన యువ మొర్చ మండల అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో నూతన కమిటిని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రవితేజ రెడ్డి పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమంలో విశ్వకర్మ అసెంబ్లీ కోఆర్డినేటర్ కేఎ ల్ బధ్రి,జిల్లా నాయకులు గోవిందా రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది. భారతీయ జనత యువ మోర్చా నూతన కమిటి అధ్యక్షుడు రాజు,ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, ఈశ్వర్ ప్రసాద్, రమేష్, రవి,ప్రధాన కార్యదర్శులు అమరనాథ్, రాజు,కార్యదర్శులకు కళ్యాణ్, ప్రదీప్ ,ప్రవీణ్,సజ్జి ,పవన్ కుమార్, హరి,సుభాష్,యశ్ , గణేష్ , సోషల్ మీడియా మండల కన్వీనర్ కీర్తన్ , కాలేజ్ సెల్ చెన్నకేశవ బీజేవైఎం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నీటి సరఫరాకు అంతరాయం..

అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్:
అనంతపురము నగర పాలక సంస్థ ధ్వారా నగర ప్రజలకు సరఫరా చేసే త్రాగునీరు మెయిన్ పంపింగ్ పీఏబియర్ డ్యామ్ వద్ద మోటర్స్ మరమ్మతులు కారణంగా నీటి అంతరాయం ఏర్పడనున్నట్లు సూపరిండెంట్ ఇంజనీర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు.. కావున పట్టణ ప్రజలకు రోజు మార్చి రోజు, వారం రోజులపాటు త్రాగునీరు సరఫరా చేస్తామని నగర ప్రజలందరూ గమనించి సహకరించగలరని ఆయన కోరారు.

## ఎల్ కే అద్వానికి భారతరత్న పురస్కారం చాలా ఆనందదాయకం

### – తిరుపతి జిల్లా బిజెపి ఇన్చార్జ్ పార్థసారథి



హిందూపురం మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ అగ్రనాయకులు నేటి బిజెపి నాయకులకు స్పూర్తి ప్రధాత పెద్దలు శ్రీ లాల్ కృష్ణ అద్వానీ కి భారత ప్రభుత్వం ఈ దేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న ప్రకటించడం సంతోషకరం అని బిజెపి రాష్ట్ర నాయకులు బిజెపి తిరుపతి జిల్లా ఇంచార్జి పిడి పార్థసారథి ప్రకటనలో తెలుపుతూ. ఈ దేశంలో ఉత్తమ పార్లమెంటేరియన్ గా ,దేశ గృహ మంత్రిగా, ఉపప్రధానిగా సేవలు అందించి ఈ దేశ దిశ మార్చడానికి కృషి చేశారని రథయాత్రతో బిజెపి పార్టీనిక్2 లోకసభా స్థానాలనుండి ఇప్పుడు అధికారంలో ఉంది అంటే వారి కృషి అసామాన్యమని కొనియాడుతూ వారు ఈ గౌరవానికి వన్నెతెచ్చే వ్యక్తిగా తెలుపుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## అభ్యాసక వర్గ కార్యక్రమం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :
గ్రామ వికాస్ సమితి శ్రీ సత్యసాయి జిల్లా అభ్యాసక వర్గ కార్యక్రమాన్ని శనివారం మండలం లోని కుసుమ వారి పల్లి గ్రామంలో శ్రీ శ్రీ ఈశ్వరీమాత దేవస్థా నంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లా ఆ పై స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామా లలో జరిగే విద్యార్థి వికాస కేంద్రాల మాతా జీలు ఆచార్యులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో సామాజిక విద్యా సమస్కార ప్రముఖ గంగులప్ప, విభాగ్ సాహసం యోజక చంద్రశేఖర్, జిల్లా సంయోజక్ దేవరాజ్ స్వామీజీ, మండల సంయోజక రమణప్ప స్వామి, సుబ్బరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలు విషయాలు చర్చించారు.

## విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలం లోని దొన్నికోట జడ్పీ ఉన్నత పాఠశాల, బొగ్గలపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం డాక్టర్ బొగ్గు సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు కంటి జబ్బులతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించిన రెడ్ క్రాస్ సొసైటీ, అ ల్ట్రా విజన్ సూపర్ హాస్పిటల్ ఆస్పత్రి సిబ్బంది కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. విద్యార్థులు విద్యార్థు లకు కంటి పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందు లను అందిం చడం తోపాటు కంటి చూపు తక్కువ కలిగిన వారికి కంటి అద్దాలు అంద జేసినట్లు సర్పంచ్ రాగినేని సరస్వతి నాయకుడు నాగరాజు నాయుడు తెలిపారు.

## టిప్పర్ ఢీకొని యువకుడు మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని డి మార్ట్ సమీపంలో టిప్పర్ ఢీకొని యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో హనుమాపురం గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందినట్లు స్థానికులు తెలియజేశారు. ద్విచక్ర వాహనంలో వెళ్తున్న అతనిని వేగంగా వచ్చిన టిప్పర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని ట్రాఫిక్ పోలీసులు పరిశీలించి వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## టిడిపిలోకి భారీ చేరికలు..

### – యాడికి కేంద్రంలో టిడిపి జెండా ఎగరవేస్తాం : జెసి అస్మిత్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: యాడికి పట్టణంలో టిడిపిలోకి భారీ చేరికలు మొదలయ్యాయి. పట్టణంలోని అంకాలమ్మ వీధి, కొండ కింద వీధి, చౌడేశ్వరి కాలనీ చెందిన ప్రజలు దాదాపు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జెసి అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధర్వంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి మీద ఉన్న సమ్మతితోనే ప్రజల్లో మార్పు వచ్చింది అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కార్యకర్తల బలంతో అధిక మెజారిటీతో యాడికి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని అన్నారు.పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చవ్వ గోపాల్ రెడ్డి, టిడిపిమండల కన్వీనర్ రుద్రమ నాయుడు, కార్యకర్తలు జేసే అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కీట్స్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కీట్స్ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత నైపుణ్యాల శిక్షణను విజయవాడలో అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారికి విచిత్రంగా హెల్త్ కౌన్సిలర్, హెల్త్ కోఆర్డినేటర్ విభాగాలలో నైపుణ్య శిక్షణ ఉంటుందని తెలిపారు. రెండు నెలల పాటు వారికి అత్యుత్తమ శిక్షణను అందించడం జరుగుతుందని తెలిపారు. 19 నుంచి 30 ఏళ్ల లోపు ఉన్నవారు అర్హులని తెలియజేశారు. డిగ్రీ పాసై, పీజీ పాస్/ ఫెయిల్ అయిన వారు అర్హులన్నారు. విజయవాడలో నిర్వహించే నైపుణ్య శిక్షణలో వారికి ఉచితంగా భోజనం వసతి కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణ సమయంలో హెల్త్ కేర్ సెక్టార్ స్కిల్స్, హాస్పిటల్ మేనేజ్మెంట్, కస్టమర్ రిలేషన్స్, లైఫ్ స్కిల్స్, కంప్యూటర్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ లలో అత్యుత్తమ శిక్షణ ఉంటుందని తెలిపారు. వారికి విజయవాడలోని కీట్స్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, అంబారుపేట నందిగామ మండలం లో శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈనెల తొమ్మిదవ తేదీన బ్యాచ్ ప్రారంభమవుతుందని శిక్షణ పూర్తి చేస్తున్న వారికి మేజర్ నగరాలలో ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 90004 87423 నెంబర్కు సంప్రదించాలన్నారు.

# జియన్యం సీట్లు భర్తీ

## – డియంహెచ్ఓ డాక్టర్.ఈ బి దేవి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా నందు ప్రభుత్వ గుర్తింపు పొందిన వివిధ నర్సింగ్ కాలేజీ ల నందు ప్రభుత్వ కోట క్రింద ఉన్న 621 సీట్ల భర్తీ కి గాను. అప్లికేషన్స్ కోరగా 844 మంది అప్లై చేయడం జరిగిందని. ఈ సీట్ల భర్తీ కి రెండు రోజులుగా 2/02/2024, 3/02 /2024 న సీట్ల భర్తీ కి కౌన్సిలింగ్ నిర్వహించగా 602 మంది విద్యార్థినిలు. (అమ్మాయి లు ) వివిధ నర్సింగ్ కాలేజీల నందు అడ్మిషన్స్. పొందడం జరిగిందని. ఐతే ఇంకను 19 సీట్లు కాళీ గ ఉన్నట్లు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అడ్మిషన్స్ ప్రక్రియలో. కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, సూపరిండేంట్స్. విజయభాస్కర్ రెడ్డి. శ్రీనివాసులు. సీనియర్ అసిస్టెంట్స్. సురేష్. పవన్ కమలాకర్ రాజు. ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

తాడిపత్రి మేజర్ న్యూస్:



తాడిపత్రి పట్టణంలో 15వ వార్డు లో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు చిన్న పకీరప్ప కుమారు డు సాయి కృష్ణ ప్రమా దవశాత్తు రెండు ప్రమా దానికి గురై చికిత్స అనం తరం ఇంటి నందు విశ్రాంతి తీసుకుంటు న్నారు. ఈ విషయం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి దృష్టికి రావడంతో ఆయన సాయి కృష్ణ నివాసానికి వెళ్లి శనివారం పరామర్శించారు. అనంతరం 15వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించారు.